

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

నేడు పూరి వద్ద తీరం దాటనున్న వాయుగుండం - రాష్ట్రానికి భారీ వర్ష సూచన
5

ఎంపీడీవో కుటుంబసభ్యులను కలిసి ధైర్యం చెప్పిన మంత్రి నిమ్మల
10

ప్రజలు ఛీకొట్టినా జగన్ రెడ్డికి సిగ్గురాలేదు: మంత్రి కొల్లు
9




## వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు

# విజన్ డాక్యుమెంట్

**నీతి ఆయోగ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చలు**

- సామాన్యుడి జీవితం మార్చేలా 'విజన్'
- రాష్ట్రస్థాయి నుంచి కుటుంబం వరకు యూనిట్
- సాంకేతిక వినియోగంతో పేదరికం లేని సమాజం
- ఏఐ హబ్‌లుగా అమరావతి, వైజాగ్ రూపకల్పన
- సంపద సృష్టికి దోహదపడే పాలసీలకు ప్రాధాన్యం
- టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకునేలా విధానాలు
- రాష్ట్ర ప్రగతికి వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి

2 లో



# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి



- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- గోదావరి గట్లు, చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై దృష్టి పెట్టాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- భారీ వర్షాలు, వరదలపై సమీక్ష

- వివరాలు 2 లో..

# రాష్ట్రం మేలుకోసం ప్రార్థించండి

**రొట్టెల పండుగకు వచ్చిన భక్తులతో సీఎం చంద్రబాబు**

- జూమ్ ద్వారా భక్తులు, నేతలతో మాట్లాడిన ముఖ్యమంత్రి
- నెల్లూరు బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5 కోట్లు మంజూరు
- రానున్న రోజుల్లో పండుగను మరింత ఘనంగా చేసుకుందాం
- నమ్మకాలు, ఆచారాలను అందరూ గౌరవించాలి

7 లో



## శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి

- పరామర్శకు వెళ్లి రాష్ట్రపతి పాలన కోరడం సిగ్గుచేటు
- విజయసాయి అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నాటకాలు
- రషీద్ హత్యకు జిలానీ కారణం... వారి మధ్య పాత గొడవలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం

5 లో

## వర్శిటీల్లో మార్పు మొదలైంది

ఏయూలో కంచెలు, గేట్ల తొలగింపుపై లోకేష్ హర్షం

2 లో

## ఇందుకే కదా..ఫేక్ జగన్ అనేది!

- భద్రత తగ్గించారని గగ్గోలు
- కండిషన్‌లో లేని కారు ఇచ్చారని పెడబొబ్బలు
- వాస్తవానికి జడ్ ప్లస్ భద్రత కల్పించారు
- మంచి ఫిట్‌నెస్‌తో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ కారు ఇచ్చారు

9 లో

## న్యాయం చేయండి.. సమస్యలు పరిష్కరించండి

- టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు
- ఓపిగ్గా విన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

8 లో

## ప్రజల వినతులపై

# వారం, వారం సమీక్ష

- శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషి
- అధికారులు, సిబ్బందిని ఆదేశించిన మంత్రి లోకేష్
- జోరువానలోనూ 19వ రోజు 'ప్రజాదర్బార్' కు విన్నపాల వెల్లువ



- వివరాలు 4 లో..

## 22 నుండి

# అసెంబ్లీ సమావేశాలు

- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయండి
- పోలీసు అధికారులకు మండలి చైర్మన్, శాసనసభ స్పీకర్ ఆదేశం
- భద్రతా ఏర్పాట్లపై చైర్మన్, స్పీకర్ సమీక్ష

10 లో



# మనిషివా.. మృగానివా!?

- జగన్‌ను ఈసడించుకుంటున్న రాష్ట్ర జనం
- వినుకొండలో పచ్చి అబద్ధాల ప్రచారంపై ఆగ్రహం
- పాశవిక పాలకుడి పాపం.. 1588 హత్యలు
- దాష్టీకాలను చరిత్రనుంచి చెరిపేయగలమా?
- పరామర్శకు వచ్చి పథకాల ప్రచారమా?
- రాజకీయాలకు అనర్హుడంటూ మండిపడుతున్న ఏపీ



- వివరాలు 3 లో..

చైతన్యరథం

# వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు విజన్ డాక్యుమెంట్

## నీతి ఆయోగ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చలు





అమరావతి: అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో నీతి ఆయోగ్ సీఈవో బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు, నిపుణులు శుక్రవారం సీఎంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్-2047 కోసం విజన్ డాక్యుమెంట్, ప్రణాళికతయారుపై చంద్రబాబు వారితో చర్చించారు.రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపైనా మాట్లాడారు. తన గత అనుభవాలు,నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను వారితో పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందని తెలిపారు.

- సామాన్యుడి జీవితం మార్చేలా 'విజన్'
- రాష్ట్రస్థాయి నుంచి కుటుంబం వరకు యూనిట్
- సాంకేతిక వినియోగంతో పేదరికం లేని సమాజం
- ఏఐ హబ్‌లుగా అమరావతి, వైజాగ్ రూపకల్పన
- సంపద సృష్టికి దోహదపడే పాలసీలకు ప్రాధాన్యం
- టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకునేలా విధానాలు
- రాష్ట్ర ప్రగతికి వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి



### ఏఐ హబ్‌లుగా అమరావతి, వైజాగ్‌క ప్రణాళికలు

ప్రభుత్వాలు విజన్‌తో పనిచేయాలి. ఉమ్మడి రాష్ట్రంలో సంస్కరణలు, విజన్‌తో వచ్చిన ఫలితాలు మనం చూశాం. నేడు వికసిత్ ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2047 సిద్ధం చేసుకుని ప్రయాణం సాగించాలి. వినూత్న ఆలోచనలతో టెక్నాలజీని ఉపయోగించుకుని పేదరికం లేని సమాజం సాధించాలి. అందుకు అనుగుణంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ 2047 సిద్ధం చేయాలి. జనాభా సమతుల్యతపై లోతైన కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలి. రానున్న రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయి. అమరావతి, వైజాగ్ ఏఐ హబ్‌లుగా రూపొందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నాం.

### రాష్ట్ర ప్రగతికి వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి

ప్రతి సామాన్యుడికీ ఫలాలు అందాలి. రాష్ట్ర స్థాయి నుంచి మండల, కుటుంబ స్థాయి వరకు ఒక యూనిట్‌గా ప్రణాళికలు రచించాలి. అప్పుడే విజన్ డాక్యుమెంట్‌కు సార్థకత చేకూరుతుంది. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలను తీసుకురావడంతో పాటు, ప్రకృతికి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా విధానాలు ఉండాలి. సీమలో హార్టికల్చర్ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తే రైతులు లబ్ధి పొందుతారు. రాష్ట్ర ప్రగతిలో కీలకమైన విద్యుత్ రంగంలో రానున్న రోజుల్లో అనూహ్య మార్పులు వస్తాయి. వాటికి అనుగుణంగా వ్యవస్థలను, ప్రజలను సిద్ధం చేయాలి. మానవ వనరుల విషయంలో నైపుణ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు సిలబస్ రూపొందించాలి.

### మేధావులు, నిపుణులతో చర్చించి డాక్యుమెంట్

కొత్త టెక్నాలజీని, అవకాశాలను అందిపుచ్చుకునే విధానాలు విజన్ డాక్యుమెంట్‌లో ఉండాలి. సంపద సృష్టికి దోహదపడే పాలసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఐఐటీ, ఐఐఎం, ఐఎస్‌బీ వంటి సంస్థలు, మేధావులు, నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ సిద్ధం చేయాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. (మారుమూల గ్రామంలో ఉన్న సామాన్య వ్యక్తికి కూడా ఫలితాలు అందేలా విజన్ ఉండాలని సూచించారు. రానున్న రోజుల్లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్‌పై మరిన్ని సమావేశాలు, సమాలోచనలు జరిపి దానిని విడుదల చేయాలని భావించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలి



- నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- గోదావరి గట్లు, చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై దృష్టి పెట్టాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు
- భారీ వర్షాలు, వరదలపై సమీక్ష

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రాణ,ఆస్తి నష్టం లేకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలపై సీఎం చంద్రబాబు శుక్రవారం సమీక్షించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులన సీఎం అప్రమత్తం చేశారు. వర్షాలు అధికంగా ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్షించారు. భారీ వర్షాలు కురుస్తున్న జిల్లాల్లోని తాజా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణశాఖ ద్వారా వర్షాలు, వరదలను అంచనావేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం అన్నారు. ముందస్తు ప్రణాళికతో పనిచేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు.ఈఏడాదిలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 185మి.మి గాను 244 మి.మి నమోదైందని, రాష్ట్ర వ్యాప్తంగా 31 శాతం అదనంగా వర్షపాతం నమోదైందన్నారు. 13 సెంటీమీటర్ల వర్ష పాతం నమోదు అయిన ప్రాంతాలు కూడా ఉన్నాయన్నాన్న సీఎం... చెరువు కట్టలు, వాగుల్లో ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా ఇసుక, మట్టి అక్రమ తవ్వకాల వల్ల గోదావరి కట్టలు బలహీనపడ్డాయని, వీటిపై దృష్టిపెట్టాలని అన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఫ్లడ్ మాన్యువల్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. విపత్తులు వచ్చినప్పుడే పనితీరు, సమర్థత బయటపడుతుందని... వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తి అప్రమత్తంగా, డైనమిక్‌గా పనిచేయాలన్నారు. వర్షాలు, వరదలు వచ్చిన తరువాత కాకుండా వాతావరణశాఖ హెచ్చరికలు, పరిస్థితులను అంచనా వేసి ముందుగానే అప్రమత్తంగా వ్యవహరిస్తే నష్టాలను నివారించగలుగుతామని సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విషయంలో గతంలో ఉన్న వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసిందని... మళ్లీ వాటిని క్రియాశీలం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అల్లూరి సీతారామరాజు,పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్శిటీల్లో మార్పు మొదలైంది

## ఏయూలో కంచెలు, గేట్ల తొలగింపుపై లోకేష్ హర్షం

అమరావతి(చైతన్యరథం): యూనివర్శిటీల్లో నిజమైన మార్పు మొదలయిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీలో గత పాలకుల హయాంలో వీసీ ఛాంబర్, పరిపాలన భవనంలోకి విద్యార్థులు రాకుండా అప్పటి వీసీ వేయించిన ఇనుప కంచెలను తొలగించిన ఆంధ్రా యూనివర్సిటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ శశి భూషణ్‌కి ఎక్స్ వేదికగా లోకేష్ అభినందనలు తెలియజేశారు. అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది మధ్య స్నేహ పూర్వకమైన వాతావరణం ఉన్నప్పుడే విశ్వవిద్యాలయాలు విద్యా విజ్ఞాన వికాస కేంద్రాలుగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు వీసీని కలిసేందుకు అడ్డుగా ఉన్న బారికేడ్లు, దిగ్బంధనాల రోజులు పోయాయి. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత విశ్వవిద్యాలయాల్లోనూ నిజమైన మార్పు ప్రారంభమైందని లోకేష్ అన్నారు. ఏయూ వీసీగా ప్రసాద రెడ్డి ఉన్న సమయంలో ప్రధాన పరిపాలనా కార్యాలయం చుట్టూ గేట్లు, ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. వీసీ ఛాంబర్‌కు నేరు గా ఎవరూ వెళ్లకుండా ఉండేందుకే ఈ ఏర్పాటు చేశారు. ఇప్పుడు వీటిని తొల గించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.



చైతన్యరథం

# మనిషివా.. మృగానివా!?




మనిషి పుట్టకే పుట్టావా? అని అడగడానికి మర్యాద అడ్డొచ్చి.. రాష్ట్రమే సిగ్గుపడుతోంది! శవరాజకీయాలతో గద్దెనెక్కి.. దరిద్రపు పాలనతో రాష్ట్రాన్ని ఛిద్రం చేసి కూడా -ఏపీమీద పగ చల్లారలేదా? అని నిలదీస్తోంది. దౌర్భాగ్య ఫ్యాక్షన్ రాజకీయ సంస్కృతికి బీజం వేసి.. ఏపీని రక్తపు టేరుల్లో ముంచితీసిన నువ్వు.. ప్రజాతీర్పును పరిహసిస్తూ కూటమి సర్కారుపై విషం గక్కడానికి సిగ్గు లేదూ -అంటూ ఈసడించుకుంటోంది. 2019 నుంచి 2024 వరకూ నువ్వు చేసిన నరహంతక రాజకీయ పాప పంకిలాన్ని -బాబు ప్రభుత్వానికి ఆపాదించడం ఆత్మవంతన కాదా జగన్ అంటూ గద్దిస్తోంది. గద్దెనెక్కిన రోజునే -విద్వేష రాజకీయ సంస్కృతికి వదిలిపెట్టాలంటూ చంద్రబాబిచ్చిన పిలుపు నీ చెవికెక్కలేదా? నియంత విధ్వంస రాజకీయానికి నిలువునా పాతరేసి -ప్రతిపక్ష హోదాకూ అనర్హుడిని చేసిన ప్రజా తీర్పుపై గౌరవం లేదా? నీ నిస్సిగ్గుల నైజాన్ని -సభ్య సమాజమే 'ఛీ' కొడుతున్నా.. ఆత్మపరిశీలన చేసుకోవాలన్న ఆలోచనే రావడం లేదా? ఓటమి పరాభవాన్ని చవిచూసి నెలకూడా తిరక్కముందే -మళ్లీ నంగనాచి అబద్ధాలతో జనంలోకి రావడానికి సిగ్గనిపించడం లేదూ? మనిషి లక్షణాలు మరిచిన నిన్ను -నెత్తిన మోయాల్సిరావడానికి మట్టి కూడా కుమిలిపోతుంది! ప్రజలను ఏమార్చే రాజకీయాలకు తెగబడుతున్న నిన్ను మార్చేదెవరు? నీచ రాజకీయానికి నిప్పుపెట్టి.. నిఖార్సైన రాజకీయానికి ఎప్పుడొస్తావ్? ఎప్పటికి మారతావు జగన్!?

-అంటూ రాష్ట్ర ప్రజ ప్రశ్నిస్తోంది. ఇన్ని ప్రశ్నలకు కారణం -వినుకొండలో జగన్ ప్రవర్తించిన తీరు. అక్కడ పలికిన పచ్చి అబద్ధాలు.. ప్రజాతీర్పుతో గద్దెనెక్కిన బాబు పాలనపై జగన్ వెళ్లగక్కిన విషం!!

పల్నాడు జిల్లాలో మరోసారి రెచ్చిపోయిన వైసీపీ. వినుకొండలో జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ నేతల వీరంగం. టీడీపీ నేతల ఫ్లెక్సీలు చించేసిన వైసీపీ నాయకులు. వినుకొండలో అలజడి సృష్టించిన వైసీపీ మూకలు. అధికారం కోల్పోయినా ఆగని వైసీపీ తీరు.

- జగన్‌ను ఈసడించుకుంటున్న రాష్ట్ర జనం
- వినుకొండలో పచ్చి అబద్ధాల ప్రచారంపై ఆగ్రహం
- పాశవిక పాలకుడి పాపం.. 1588 హత్యలు
- దాష్టీకాలను చరిత్రనుంచి చెరిపేయగలమా?
- పరామర్శకు వచ్చి పథకాల ప్రచారమా?
- రాజకీయాలకు అనర్హుడంటూ మండిపడుతున్న ఏపీ

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాన్ని గగుర్పాటుకు గురిచేసిన వినుకొండ హత్యోదంతంలో -వైసీపీ అధినేత జగన్ ప్రవర్తించిన తీరుకు రాష్ట్ర ప్రజ అసహ్యించుకుంటోంది. వైసీపీతో అంటకాగుతున్న వీధి రౌడీ ప్రాపకంలోవున్న ఇద్దరు వైసీపీ కార్యకర్తలు పాత పగలకు తెగబడితే -ఆ ఘటనని శాంతిభద్రతలకు ముడిపెట్టిన జగన్ నీచ రాజకీయంపై నిప్పులుగక్కుతోంది. జగన్ తన రాజకీయ బతుకుదెరువు కోసం అలజడి సృష్టించి.. విద్వేష రాజకీయాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం గలిగించే కుట్రకు పాల్పడటం వైసీపీ దౌర్భాగ్యానికి నిలువెత్తు దర్పణం. రాజకీయేతర కోణంలో చూడాల్సిన నేర ఘటనకు రాజకీయ రంగులద్ది.. రాష్ట్ర ప్రభుత్వంపైనే బురదజల్లే స్వార్థపూరిత కుట్ర.. సిగ్గులేని జగన్‌కే సాధ్యం. బాధిత కుటుంబాన్ని ఓదారుస్తానంటూ శుక్రవారం వినుకొండ వచ్చిన జగన్.. చెత్త రాజకీయానికి తెరలేపి తన నిజ స్వరూపాన్ని మరోసారి బయటపెట్టుకున్నాడు. హతుడు రషీద్, హంతకుడు జిలానీ తన పార్టీవారే అయినా.. నేర పాపాన్ని తెదేపాపైకి నెట్టి పబ్బం గడుపుకోవాలనుకోవడం జగన్ వికృత చేష్టలకు పరాకాష్ట. పచ్చి అబద్ధాలను ప్రజలకు వినిపించి... ఐదేళ్ల పాలనా వైఫల్యాలను కూటమికి ఆపాదించడం.. జగన్ ఏడుపులో భాగమే. పరామర్శకు వచ్చి -బాధిత కుటుంబంపై సానుభూతి చూపించకపోగా.. ఆ కుటుంబాన్ని రెచ్చగొట్టడం విద్వేషాలను ప్రేరేపించడమే. పైగా -కూటమి సర్కారు హత్యా రాజకీయాలకు పాల్పడుతుందంటూ పెడబొబ్బలు పెట్టడం జగన్‌కే చెల్లింది. కేవలం హత్యారాజకీయంతో ఐదేళ్ల పాలన సాగించిన జగన్.. ప్రజా ప్రభుత్వంపై నిందలు మోపడం గురివింద చందమేనని జనం అంటున్న మాట.

> వినుకొండలో వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే ప్రభుత్వానికి ఆపాదిస్తారా? వైసీపీ దివాలాకోరు రాజకీయాలకు నిదర్శనమిదే. వివాదాన్ని ఇంకా రెచ్చగొట్టేందుకే జగన్ వినుకొండ పర్యటన. హత్యా రాజకీయాలకు పేటెంట్ వైసీపీదే. నిందితులు ఎవరైనా ప్రభుత్వం ఉపేక్షించదు. పోలీసులు చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. చంద్రబాబువద్ద జగన్ ఆటలు సాగవని తెలుసుకోవాలి
>
> 
>
> - మంత్రి గొట్టిపాటి రవి

## ఇన్ని హత్యలు జగన్ పాపమేగా?

జగన్ జమానాలో రాష్ట్ర ప్రజలు ఊచకోతకు గురయ్యారన్నది -పచ్చి నిజం. 2019 నుంచి 2024 మధ్య జగన్ ఏలుబడిలో 1588 మంది హతులయ్యారన్నది – కాదనలేని సత్యం. వైసీపీ ఇసుక మాఫియా దెబ్బకు రాష్ట్రంలో నిర్మాణ పనులు ఆగిపోయి.. 300మంది భవన నిర్మాణ కార్మికుల ఊపిరి ఆపేసింది పాశవిక పాలకుడు జగనే. అమర్నాథ్ గౌడ్, తోట చంద్రయ్య, జాలయ్య, నందం సుబ్బయ్య, డ్రైవర్ సుబ్రహ్మణ్యం.. ఇలా లెక్కలేనంత మంది ఊసురు తీసింది పాపిష్టి పాలకుడే! జగన్ ఏలుబడిలో 174మంది టీడీపీ బీసీ నేతలు సహా.. 300మంది బీసీలు హత్యాకాండకు బలైపోయారు. 79మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నిలువునా నరికి చంపిన ఘోరం జగన్ జమాలెక్కల్లోనే సాగింది. 11మంది మైనారిటీలు, 188మంది ఎస్సీ ఎస్టీలు, 991మంది మహిళలు ఉసురు తీసిన ఘోర పాలన జగన్‌దే. జంగారెడ్డిగూడెంలో జగన్ పోసిన నాటు సారాకు 50మంది విగతజీవులయ్యారు. ఐదేళ్ల చేతగాని పాలనలో వేలాది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. జగన్ సర్కారు సాగించిన గంజాయి మాఫియా దెబ్బకు -లక్షలాది యువత బానిసలై బతుకులు కోల్పోయారు. జూన్ 7, 2024న గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలంలో వైసీపీ సైకోల చేతిలో టీడీపీ కార్యకర్త షేక్ ఖాసీం అశువులు బాసిన పాపం జగన్‌ది కాదా? రెండురోజులు గడవక ముందే జూన్ 9, 2024న కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో వైసీపీ సైకోల చేతిలో హతమైన టీడీపీ కార్యకర్త మోదుపల్లి గిరినాథ్ దారుణానికి బాధ్యుడు జగన్ కాదా? పదిరోజులు దాటకముందే జూన్ 17న అనంతపురం జిల్లా తాడిపత్రిలో వైసీపీ సైకోలు.. టీడీపీ కార్యకర్త లాల్ బాషాను కత్తులతో మట్టుబెట్టడం నిజం కాదా? జూలై 10, 2024న రాయదుర్గంలో టీడీపీ కార్యకర్త ఆదెప్పను వైసీపీ సైకోలు మట్టుబెట్టిన మహాపాపం జగన్‌కు అంటకపోతుందా? ఎన్నికల సమయంలో 13మందిని, ఎన్నికలు జరిగాక ఆరుగురిని వైసీపీ సైకోలతో లేపించేసింది జగనే కదా. ఇన్ని ప్రాణాలకు పాతరేసి.. తన హయాంలో తెలుగుదేశం పార్టీపై కక్షసాధింపులకు పాల్పడలేదని జగన్ ఎలా చెపుతాడు? జగన్ ప్రభుత్వ దాష్టీకాన్ని ప్రజలవద్ద దాచినా.. పైనున్న అభాగ్యులు చూడకపోతారా? ఆ ఇంగితాన్ని మర్చిపోయి.. పచ్చి అబద్ధాలు, పతివ్రతా కబుర్లు ఎలా చెప్పగలుగుతున్నావ్ జగన్? అసలు -ఇన్ని కుటుంబాల ఉసురు పోసుకున్నోడిని మనిషి అనగలమా? మృగం అనకుండా ఉండగలమా? సమాధానం చెప్పాలి జగన్!?

## దాష్టీకాలను చరిత్ర నుంచి చెరిపేయగలమా?

జగన్ ఐదేళ్ల పాలనా దాష్టీకాలను చరిత్రనుంచి చెరిపేయగలమా? జగన్ రక్త రాజకీయ పేజీలను చరిత్రనుంచి చింపేయగలమా? సొంత బాబాయిని గొడ్డలివేటుకు బలిచేసి.. చంద్రబాబే కారణమంటూ ఊరంతా గగ్గోలు పెట్టింది జగనేగా? బాబాయి హత్యతో శవరాజకీయం నెరపి గద్దెనెక్కి.. హత్య చేయించిన అవినాష్‌ను చంకనేసుకుని తిరుగుతున్నది జగనేగా? డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపేసి కుటుంబానికి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును నెత్తికెక్కించుకున్నది జగనేగా? జగన్ సామాజిక వర్గీయులే ఆడపిల్లల మానాన్ని హరిస్తే.. ముసిముసి నవ్వులు నవ్వింది జగనేగా? తన సర్కారులోని మంత్రులే అడొచ్చిన సామాన్యులను అడ్డంగా నరికేస్తే.. హంతక మంత్రులకు ప్రమోషన్లు ఇచ్చిందెవరు? సైకోయిజాన్ని అణువణువునా పుణికి పుచ్చుకున్న జగన్‌కు -చంద్రబాబు పాలనను ప్రశ్నించే నైతిక హక్కుటుందా? తండ్రి వైఎస్సార్‌ను అంబానీ కుటుంబమే అంతం చేసిందని నీచ సానుభూతి రాజకీయానికి తెరలేపి.. గద్దెనెక్కగానే అంబానీ చెప్పిన వ్యక్తిని రాజ్యసభలో కూర్చోబెట్టింది జగన్ కాక మరెవరు? అలాంటి దుష్టుడి రాజకీయానికి నైతికత అనేది ఉన్నట్టా? రాజకీయ సభలకు రాకుంటే పథకాలకు కోతేనని ప్రజలను బెదిరించి.. ఎదురు తిరిగిన వాళ్లను ఖాకీబూట్లతో తొక్కించి.. అక్రమ కేసుల్లో ఇరికించిన జగన్‌కు -నైతిక రాజకీయాల ప్రస్తావన తెచ్చే అర్హతున్నట్టా? కక్షసాధింపు రాజకీయాలకు బీజం వేసిన జగనే.. వినుకొండ హత్యోదంతంలో నంగనాచి కబుర్లు చెప్పడం పరమ రోత. రాజకీయ మర్యాదను మంటగలిపి.. విపక్షనేతను తప్పుడు కేసుల్లో ఇరికించి జైల్లో పెట్టిన జగన్‌ది కక్షసాధింపు కాక మరేమిటి?

> సొంత బాబాయిని చంపి నారాసుర రక్తచరిత్ర అంటూ టీడీపీపై తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్‌ది. వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్యకారకుడు జగనే. వైసీపీ హయాంలో రషీద్, జిలానీల మధ్య జరిగిన గొడవలపై జగన్ చర్యలు తీసుకుని ఉంటే.. నేడు ఈ హత్య జరిగేదా? జగన్ శవరాజకీయాలు మానాలి.
>
> 
>
> - మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

> బాధిత కుటుంబానికి పరామర్శ పేరిట జగన్ శవరాజకీయాలు. వ్యక్తిగత కక్షతో జరిగిన హత్యను టీడీపీకి ఆపాదిస్తున్నారు. బాధిత కుటుంబం వద్దకు వెళ్లి అసెంబ్లీ సమావేశాల గురించి మాట్లాడటమేంటి? జగన్ తన ఉనికిని కాపాడుకోవడానికే శవరాజకీయాలు చేస్తున్నాడు. రాజకీయ రాక్షసత్వానికి జగన్ కేరాఫ్ అడ్రస్.
>
> 
>
> - టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్

## పలకరింపునకు వచ్చి పథకాల ప్రచారమా?

బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వినుకొండ వచ్చిన జగన్.. మీడియాతో మాట్లాడిన మాటలు విని రాష్ట్రప్రజలు ముక్కున వేలేసుకున్నారు. అభాగ్య కుటుంబానికి అదరవు కావాల్సిన జగన్.. 'అదే నేను అధికారంలో ఉండుంటే..' అంటూ పార్టీ పథకాలను ప్రచారం చేసుకోవడం నిజంగా సిగ్గుమాలిన తనమే. అమ్మవొడి, రైతు భరోసా, మత్స్య భరోసా, వసతి దీవెన అంటూ.. అధికారంలో ఉండీ ఎగ్గొట్టిన పథకాలను అబద్ధాలతో దిగ్గొట్టే ప్రయత్నం చేయడం -జగన్ భ్రష్ట రాజకీయానికి పరాకాష్ట. ఐదేళ్లలో తనవల్లకాని అసాధ్యాలను నెలరోజుల్లోనే చేసి చూపించిన ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ కక్కిన అక్కసుకు నిదర్శనం కూడా. గద్దెనెక్కగానే ఐదు హామీలపై సంతకాలు చేసిన చంద్రబాబు నిజాయితీపై -విషం కక్కడానికే జగన్ వినుకొండకు వచ్చాడన్నది జనానికి అర్థమైంది. పెంచిన పింఛనును ఠంఛనుగా అందించడం, జగన్ ఐదేళ్లుగా మభ్యపెట్టిన మెగా డీఎస్సీని ఐదే ఐదు నిమిషాల్లో ప్రకటించడం.. పేదవాడి నోటిదగ్గర కూడు కొట్టిన జగన్‌పై కక్ష సాధించకుండా -అగస్టు 15నుంచి 'అన్న క్యాంటీన్లు' తెరిపిస్తానంటూ చంద్రబాబు సౌమ్యత ప్రదర్శించడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతునాడు. విద్యా పథకాలకు సొమ్ములు ఎగ్గొట్టి విద్యార్థుల భవిష్యత్‌ను గాలికొదిలేస్తే.. చొరవ తీసుకుని సర్టిఫికెట్లు ఇప్పించి విద్యార్థుల భవిష్యత్‌కు యువనేత లోకేష్ బాటలు వేయడం జగన్‌ను నచ్చట్లేదు. బిడ్డను పోగొట్టుకున్న దుఃఖంలోవున్న కుటుంబాన్ని పక్కకు లాగేసి.. శవరాజకీయంపై పేలాలు ఏరుకునే ప్రయత్నం చేసిన జగన్‌ను రాష్ట్రం క్షమిస్తుందా? దిక్కుమాలిన సంస్కృతికి వేళ్లూనుతున్న జగన్ -రాజకీయాలకు అనర్హుడు అనడానికి సాహసించాలా?

- మహాదేవ

చైతన్యరథం

# ప్రజల వినతులపై వారం, వారం సమీక్ష

- శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషి
- అధికారులు, సిబ్బందిని ఆదేశించిన మంత్రి నారా లోకేష్
- జోరువానలోనూ 19వ రోజు 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ



అమరావతి(చైతన్యరథం): సమస్యల పరిష్కార వేదిక 'ప్రజాదర్బార్'కు వస్తున్న విన్నపాలపై వారం వారం సమీక్షించనున్నట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లి నివాసంలో నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్' కార్యక్రమానికి మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారు. తాము పడుతున్న కష్టాలు, సమస్యలపై యువనేతను నేరుగా కలిసి అర్జీలు ఇస్తున్నారు. ఆయా విన్నపాలను శాఖల వారీగా విభజించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. ప్రజల అర్జీలు ఎంతమేరకు పరిష్కారం అయ్యాయి, వాటి స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆయా విన్నపాలపై ప్రతివారం సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు యువనేత వెల్లడించారు. జోరువానలోనూ 19వ రోజు శుక్రవారం నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు వినతులు వెల్లువెత్తాయి.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న 27వేల మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కార్మికులను టెండర్లతో పనిలేకుండా మస్టర్ రోల్ ద్వారా కొనసాగించాలనే హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించారు. నంద్యాల జిల్లా, డోన్ మండలం, ధర్మారంలో తాము నిర్మించుకున్న చర్చికి ప్రహరీగోడ, మరుగుదొడ్ల నిర్మాణానికి అర్డర్ కాపీ వచ్చిందని, నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన చిన్నయుద్దయ్య కోరారు. కడప జిల్లా గోపవరం మండలం రాచయపేటకు తాగునీటి సౌకర్యంతో పాటు రోడ్లు నిర్మించాలని గ్రామప్రజలు కోరారు. కరోనాతో తమ ఆర్థిక పరిస్థితులు దిగజారాయని, ఎన్ఎస్ఎఫ్ డీసీ, ఎన్ఎస్ కేఎఫ్ డీసీ పథకం ద్వారా తీసుకున్న కార్ల రుణాలను రద్దు చేయాలని ఎన్ఎస్ఎఫ్ డీసీ లబ్ధిదారులు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా కోటలోని ఎన్‌టీకేఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యాసంస్థలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు కోరారు. పశు వైద్యాధికారులకు అనుసంధానకర్తలుగా ఉన్న పశు సఖీలను గత ప్రభుత్వం తొలగించిందని, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏపీ రాష్ట్ర పశుసఖీలు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లో వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్న తనకు గత ప్రభుత్వం కక్షపూరితంగా జీతం నిలిపివేయడంతో పాటు ఉద్యోగం నుంచి తొలగించిందని, తగిన న్యాయం చేయాలని జి.రమేష్ కోరారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని లోకేష్ భరోసా ఇచ్చారు.

## అంగన్ వాడీ పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించండి

అద్దెభవనంలో ఉన్న తాడేపల్లి కృష్ణనగర్ అంగన్ వాడీ పాఠశాలకు స్థలం కేటాయించడంతో పాటు శాశ్వత భవనం నిర్మించాలని డి.లీల.. నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. పక్షవాతంతో మంచానికే పరిమితమైన తనకు పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని నవులూరుకు చెందిన బేతపూడి కోటేశ్వరరావు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు పిల్లల చదువులు భారంగా మారాయని, ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని ఉండవల్లికి టి.మైనర్ బాబు కోరారు. సివిల్ ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆత్మకూరుకు చెందిన సీహెచ్.కల్యాణ్ బాబు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని యువనేత భరోసా ఇచ్చారు.












# శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి

- పరామర్శకు వెళ్లి రాష్ట్రపతి పాలన కోరడం సిగ్గుచేటు
- గవర్నర్ ప్రసంగాన్ని అడ్డుకుంటామనడం దేనికి సంకేతం
- ఉనికి కోసమే వ్యక్తిగత హత్యలను టీడీపీకి రుద్దుతున్నాడు
- విజయసాయి అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నాటకాలు
- రసీద్ హత్యకు జిలానీ కారణం... వారి మధ్య పాత గొడవలు
- ఏడాది క్రితం బొల్లా దగ్గర వారిద్దరి పంచాయితీ కూడా జరిగింది
- ఆ పంచాయితీ పరిష్కారం కాకపోవడంతోనే హత్య జరిగింది
- వైసీపీ హయాంలోనే ముస్లిం సోదరులపై హత్యలు, ఘాతుకాలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి తన ఉనికిని కాపాడుకోవడానికే శవ రాజకీయా లకు తెరలేపాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. బాధితుల పరామర్శకు వెళ్లి రాబంధుల్లా ప్రవర్తిస్తున్నారు..వ్యక్తుల మధ్య జరిగిన హ్యతను టీడీపీకి రుద్దుతున్నారు..జగన్‌రెడ్డి హత్యా రాజకీయాలకు ఒక కేరాఫ్ అడ్రస్ అని మండిపడ్డారు. వైసీపీ పాలనలోనే ముస్లింలపై హత్యలు ఎక్కువగా జరిగాయని, మోకాలికి బోడిగుండుకు ముడిపెట్టినట్లుగా జగన్ రెడ్డి మాటలు ఉన్నాయని విమర్శించారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

### వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే రాజకీయాలు సిగ్గుచేటు

జగన్‌రెడ్డి మరోసారి శవ రాజకీయాలు అంటే ఏంటో చూపించారు. గత 40 ఏళ్లలో ఏ రోజు కూడా టీడీపీ హత్యా రాజకీయాలు చేయలేదు. జగన్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లలేదు... రాజకీయం చేయడానికే వెళ్లారు. గవర్నర్ ప్రసంగం అపు తామని, ఢిల్లీలో ధర్నాలు చేస్తామనడం దేనికి సంకేతం? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసీపీ నేతలు అబద్ధాలు, అసత్యాలతో విషం చిమ్ముతున్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను తెలుగుదేశానికి ముడిపెట్టడం దారుణం. వ్యక్తిగత కక్షలతో హత్య జరిగితే రాష్ట్రపతి పాలన కోరడం సిగ్గుచేటు. గిరిజన మహిళతో విజయసాయిరెడ్డి విషయాన్ని డైవర్ట్ చేయడానికే జగన్ రెడ్డి ఈ హత్యా రాజకీయాలకు తెరతీశారు.

### వైసీపీ పాలనలోనే ముస్లిం సోదరులపై హత్యలు

టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక టీటీడీలో సగం వాటాను తెలంగాణకు ఇచ్చారని, సుమారు 15 మంది కమ్మ వారికి మంత్రి పదవులు ఇచ్చారని చెప్పడం, ఇంగ్లీషు మీడియం తీసి తెలుగు మీడియం పెట్టారని చెప్పడం ఇలా ఏదొక రకంగా టీడీపీపై అసత్యాలు అబద్ధాలతో ఫేక్ ప్రచారమే లక్ష్యంగా పెట్టుకున్నారు. జగన్ రెడ్డి ఒక ఫేక్ పర్సన్... రాజకీయ రాక్షసత్వానికి ఒక కేరాఫ్ అడ్రస్. రసీద్ హత్యకు జిలానీ కారణం. వారి మధ్య సంవత్సరం నుంచే గొడవలు ఉన్నాయి. సంవత్సర క్రితం అప్పుడు ఉన్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వద్ద వాళ్ల పంచాయితీ జరిగింది. అది తెగకపోవడంతో ఆ కోపంలోనే ఈ హత్య జరిగింది. నేడు జగన్‌రెడ్డి హత్యా రాజకీయాలకు తెరతీశారు. ముస్లిం సోదరులకు టీడీపీ ఎప్పుడూ అండగానే ఉంది. వైసీపీ పాలనలోనే ముస్లిం సోదరులపై హత్యలు జరిగాయి. నంద్యాలలో అబ్దుల్ సలాం అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకున్నారు. టీడీపీ ఎప్పుడూ ముస్లింల సంక్షేమానికి కట్టుబడి ఉంది. జగన్ రెడ్డి ఆయన ఉనికిని కాపాడుకోవడానికి శవ రాజకీయాలు చేస్తున్నారు. టీడీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు..అలాంటి వారిని ఉపేక్షించదు..వారిపై కఠినంగా ఉంటాం. ఇప్పటికైనా జగన్‌రెడ్డి ఒక నిర్మాణాత్మకైన పాత్ర పోషించాలి. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు సీఎం పదవిని ఇచ్చారు.

### ఫొటోలు దిగినంత మాత్రాన దోషులు కాదు

హత్యతో సంబంధం ఉన్న వారు అందరూ జగన్ రెడ్డితో ఫొటోలు దిగారు. రాజకీయ నేతలతో ఫొటోలు దిగినంత మాత్రాన వారు కూడా దోషులు కారు. 36 రోజులకే తల్లికి వందనం అమలు చేయాలని మాట్లాడటం చాలా దారుణం. మేము చెప్పినట్లే ఒక్కొక్కటి అమలు చేస్తున్నాం.. తల్లికి వందనాన్ని కూడా అమలు చేస్తాం. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఒక్కసారే రూ.1000 పెంచి పింఛన్ ఇచ్చారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి అసత్యాలను మానుకోని నిర్మాణాత్మకమైన రాజకీయం చేస్తే మంచిందని హితవుపలికారు.

## ఏపీ మెడ్‌టెక్ జోన్‌ను సందర్శించిన మంత్రి కొండపల్లి



విశాఖపట్నం (చైతన్యరథం): ఉక్కు నగరం పరిధిలో ఉన్న ఏపీ మెడ్ టెక్ జోన్‌ను రాష్ట్ర ఎంఎస్‌ఎంఈ, సెర్ప్‌శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం సందర్శించారు. అక్కడ వివిధ కంపెనీల ఆపరేషన్స్ ప్రక్రియలను పరిశీలించారు. వైద్య పరికరాల తయారీకి సంబంధించిన వివిధ కంపెనీలను సందర్శించిన ఆయన వివిధ కంపెనీల సీఈవోలతో ఆత్మీయంగా భేటీ అయ్యారు. అక్కడున్న వసతులు, కంపెనీలు, ఉద్యోగులు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలు కంపెనీల సీఈవోలు, విశాఖ పట్నం, అనకాపల్లి జిల్లాల పరిశ్రమలశాఖ అధికారులు గణపతి, శ్రీధర్ ఉన్నారు.

## ఏమి ఘనకార్యం చేశావని ఈ ఢిల్లీ పర్యటన జగన్ రెడ్డీ?

**టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్**

అమరావతి (చైతన్యరథం): హింస, విధ్వంసం, అరాచకం, అన్యాయం, అవినీతి గురించి జగన్‌రెడ్డి మాట్లాడటం రోత పుట్టిస్తుందని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారు నాయక్ వ్యాఖ్యానించారు. ఏం ఘనకార్యం చేశావని ఢిల్లీ యాత్రలు చేపడుతున్నావు జగన్‌రెడ్డీ? అని ప్రశ్నించారు. వైసీపీ చీకటి పాలన పోయి చంద్రోదయం లాంటి పాలన మొదలై నెలరోజులు గడవకముందే శవరాజకీయాలు చేస్తూ... ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పల్నాడు జిల్లా హత్యారాజకీయాలతో అట్టుడికి పోయిందని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ పల్నాడు ప్రాంతాన్ని రావణకాష్టంగా మార్చేశారని మండి పడ్డారు.బీసీ సోదరుడైన చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతుకోసి చంపేశారని, గిరిజన సోదరి లక్ష్మీబాయి నీ ట్రాక్టర్‌తో తొక్కించి చంపినప్పుడు ఈ జగన్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా దానిని టీడీపీకి అంటగట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని, వినుకొండలో జరిగిన ఘటనకు టీడీపీకి ఎటువంటి సంబంధం లేదని, తన ఉనికిని కాపాడుకునేందుకు జగన్ మరోసారి అబద్ధాలు చెబుతూ ప్రజలకు మధ్యకు వస్తున్నారని, ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ధారునాయక్ కోరారు. వినుకొండ ఘటనపై సమగ్ర విచారణ జరిపి హంతకుడు జిలానీని శిక్షిస్తామన్నారు.

## నేడు పూరి వద్ద తీరం దాటనున్న వాయుగుండం

- రాష్ట్రానికి భారీ వర్ష సూచన
- జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు
- పలుప్రాంతాలను ముంచెత్తిన వానలు
- పొంగుతున్న వాగులు, వంకలు
- ఏజెన్సీలో జలదిగ్బంధంలో గ్రామాలు



అమరావతి: వాయుగుండం ప్రభావంతో శనివారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా కొన సాగుతున్న అల్పపీడనం శుక్రవారం నాటికి వాయుగుండంగా బలపడింది. ఇది వాయవ్య దిశగా పయనించి ఒడిశాలోని పూరీ సమీపంలో శనివారం తెల్లవారుజామున తీరందాటే అవకాశం ఉంది.ఆతర్వాత క్రమంగా బలహీనపడనుంది. దీని ప్రభావంతో శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కర్నూలు అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కూడా అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అత్యవసర సహాయక చర్యల కోసం 3 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు వరద ప్రవహిస్తున్న వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఇలాఉంటే బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సీఎం చంద్రబాబు ఆదేశాలతో హోంమంత్రి అనిత అధికారులను అప్రమత్తం చేశారు.ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఏలూరు, అనకాపల్లి జిల్లాల కలెక్టరతో మాట్లాడి తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామన్నారు.

అల్పపీడనం ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.దీంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఏజెన్సీలో పలుగ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ధవళేశ్వరం బ్యారేజీ నుండి 3.50లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదిలేస్తున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జన జీవనం స్తంభించిపోయింది. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, రామకృష్ణా థియేటర్ రోడ్డు, వెలమ వీధి, పూర్ణా మార్కెట్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి. జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. విశాఖ ఆర్అండ్‌బీ కార్యాలయం నుంచి బిర్లా వరకు సర్వీసు రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తోంది. కార్యాలయాలు, పరిశ్రమలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో వాహనాలు నడుపుతూ అవస్థలు పడ్డారు. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల్లో పాఠశాలలకు శుక్రవారం సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు.


రాజమహేంద్రవరం వద్ద గోదావరి ఉధృతి పెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.8అడుగులకు చేరుకుంది. దీంతో సముద్రంలోకి 3.50 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం, రాజానగరం, అనపర్తి, మండపేట, కొత్తపేట, పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో అక్కడి 7 వేల ఎకరాల్లోని పొలాలు నీటమునిగాయి. కోనసీమ జిల్లా బూరుగులంక వద్ద గోదావరిలో తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. కోనసీమలోని రాజోలు, ముమ్మిడివరం నియోజకవర్గాల్లోనూ వర్షాలు పడుస్తున్నాయి.

అల్లూరి జిల్లాలో భారీ వర్షాలకు కొండ వాగులు పొంగుతున్నాయి. దేవీపట్నం మండలం గండిపోశమ్మ అలయాన్ని వరద ముంచెత్తింది.దీంతో ఆలయాన్ని మూసివేశారు. విలీన మండలాల్లోనూ వాగులు పొంగుతున్నాయి. వరరామచంద్రాపురం మండలంలో అన్నవరం వాగుపొంగుతోంది. దీంతో చింతూరు - వరరామచంద్రాపురం మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చింతూరు వద్ద శబరి వరద అంతకంతకు పెరుగుతోంది. పాడేరు మండలం రాయగడ్డ, పరణానిపుట్టు వద్ద మత్స్యగెడ్డ ఉధృతంగా ప్రవహిస్తోంది. జి మాడుగుల మండలం కుంబీడిసింగి బ్రిడ్జిపై వరద ప్రవాహంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెదబయలు మండలం గిన్నెలకోట, జామిగూడలో గెడ్డలు పొంగాయి. ముంచంగిపుట్టు మండలం బీరిగూడ గెడ్డ పొంగి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అరకు నియోజకవర్గం వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. డుంబ్రిగూడ మండలం బొందగూడ వద్ద కాజ్‌వేపై వర్షపు నీరు ప్రవహిస్తోంది.

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో ఏకధాటిగా వర్షం కురుస్తోంది. తాండవ, వరాహ నదుల్లోకి భారీగా వరద నీరు చేరుతోంది. రైవాడ, కోనాం జలాశయాల్లోకి భారీగా వరద చేరుతోంది.అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయ ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. కల్యాణపులోవ రిజర్వాయర్‌లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. గేట్లు ఎత్తి నీటిని శారదా నదిలోకి విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ఏలూరు జిల్లాలోని మన్యం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. దీంతో ఏజెన్సీ ప్రాంతాలకు రాకపోకలు నిలిలిపోయాయి. అలివేరు, జన్నేరు, బైనేరు వాగు, అశ్వారావుపేట, పడమటి వాగులు పొంగుతున్నాయి. సుమారు 20 గ్రామాలను రాకపోకలు నిలిచిపోయాయి. పోలవరం ప్రాజెక్ట్ వద్ద గోదావరి నీటిమట్టం భారీగా పెరిగింది.

# రాష్ట్రం మేలుకోసం ప్రార్థించండి



## రొట్టెల పండుగకు వచ్చిన భక్తులతో సీఎం చంద్రబాబు

- జూమ్ ద్వారా భక్తులు, నేతలతో మాట్లాడిన ముఖ్యమంత్రి
- నెల్లూరు బారాషహీద్ దర్గా అభివృద్ధికి రూ. 5కోట్లు మంజూరు
- రానున్న రోజుల్లో పండుగను మరింత ఘనంగా చేసుకుందాం
- నమ్మకాలు, ఆచారాలను అందరూ గౌరవించాలి

అమరావతి (చైతన్యరథం): అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగే నెల్లూరు రొట్టెల పండుగ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా, వైభవంగా నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. రొట్టెల పండుగ నిర్వహించే బారాషహీద్ దర్గా అభివృద్ధికి, ప్రార్థనా మందిరం నిర్మాణానికి రూ.5కోట్లు మంజూర చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పండుగలో పాల్గొనే భక్తులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జూమ్ విధానం ద్వారా రొట్టెల పండుగకు వచ్చిన భక్తులు, స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వందల ఏళ్లుగా ఒక పవిత్రమైన ప్రాంతంగా బారాషహీద్ దర్గా ఉందన్నారు. ఇక్కడ రొట్టెలు మార్చుకోవడం ద్వారా తమ కోరికలు నెరవేరుతాయని, కష్టాలు తీరుతాయని భక్తులు నమ్ముతారన్నారు. ఈ క్షేత్రానికి ఉన్న పవిత్రత, శక్తి కారణంగా ఏటా ఈ పండుగ రోజుల్లో 10 నుంచి 15 లక్షల మంది రొట్టెల పండుగకు వస్తారన్నారు. కేవలం ముస్లిం సోదరులే కాకుండా... హిందువులు కూడా రొట్టెలు మార్చుకుని తమ కోరికలు నెరవేర్చుకుంటారన్నారు. దేవుడిపై నమ్మకంతో ప్రపంచం నడుస్తుందని... ఆ నమ్మకాలను, ఆచారాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. రాకెట్ ప్రయోగాలు చేసే శాస్త్ర వేత్తలు కూడా ముందు రోజు వెళ్లి దేవుడికి దండం పెట్టుకుని తమ ప్రయత్నం విజయవంతం అయ్యేలా చూడాలని కోరుకుంటారని... అదే నమ్మకం అని పేర్కొన్నారు. ఈ కారణంగానే లక్షల మంది ఎంతో నమ్మకంగా జరుపుకునే రొట్టెల పండుగను 2014లో రాష్ట్ర పండుగగా ప్రకటించామని గుర్తు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో దర్గాను, స్వర్ణాల చెరువును అభివృద్ధి చేశామని చెప్పారు. ప్రస్తుతం ప్రార్థనా మందిరం నిర్మాణం నిలిచిపోయిందని మంత్రి నారాయణ సీఎం దృష్టికి తీసుకురాగా... దాని కోసం రూ.5కోట్లు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

రాష్ట్రానికి మంచి జరిగేలా ప్రార్థించాలని రొట్టెల పండుగకు వచ్చిన భక్తులను సీఎం కోరారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని.. దీని నుంచి బయట పడి సంపద సృష్టి జరగాలని సీఎం అన్నారు. సంపద సృష్టి జరిగితే... మళ్లీ ఆ ఫలాలు పేదలకు సంక్షేమం ద్వారా పంచవచ్చన్నారు. ఖజానా నిండేలా దేవుడిని ప్రార్థిస్తూ రొట్టెలు మార్చుకోవాలని నేతలను కోరిన సీఎం...ప్రభుత్వ ఆదాయం పెరిగితే తిరిగి దాన్ని ప్రజలపైనే ఖర్చుపెడతామని చెప్పారు. రొట్టెల పండుగను రానున్న రోజుల్లో మరింత పెద్ద పండుగగా, ఘనంగా చేసుకుందామని భక్తులతో అన్నారు. విజయవాడ నుంచి వచ్చిన ఇద్దరు మహిళలతో మాట్లాడి వారి అనుభవాలు తెలుసుకున్నారు. తమ కోరికలు తీరడంతో తాము రొట్టెలు మార్చుకోవడానికి వచ్చామని ఆ మహిళలు చెప్పారు. భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు, మంత్రులకు సీఎం సూచించారు.

# మాజీ సైనికోద్యోగులకు అండగా ఉంటాం



- సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం
- అందరూ సంతోషంగా ఉండాలన్నదే సీఎం ఉద్దేశం
- సైనికుల కోసం ఆనాడే ఎన్టీఆర్ విరాళాలు సేకరించారు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టి.డి.జనార్దన్
- పార్టీ కేంద్ర కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగులతో సమావేశం
- పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

మంగళగిరి(చైతన్యరథం): మాజీ సైనికోద్యోగుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టి.డి.జనార్దన్ తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం రిటైర్డ్ ఆర్మీ ఉద్యో గుల సమావేశం నిర్వహించారు. టి.డి.జనార్దన్‌తో పాటు ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఏపీ ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోటూరి శంకరరావు, జనరల్ సెక్రటరీ వై.రమేష్‌కుమార్, ఆ సంఘ జిల్లా, నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు 450మంది వరకు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు మాట్లాడుతూ తమ సమస్యలను చెప్పుకున్నారు. 2004 హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో ఎక్స్ సర్వీస్‌మెన్ ఉద్యోగుల సమావేశం మొదటిసారి నిర్వహించారు. నాడు చంద్రబాబు ప్రజల కోసం పని చేయాలని సూచించారని, కూటమి గెలుపునకు తమ వంతు కృషి చేసినట్లు వివరించారు. కేంద్రీయ సైనిక బోర్డులో ఏపీ నుంచి ఒక్క ప్రతినిధి, జేసీవో లేరని ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులకు టీడీపీలో ప్రత్యేక సెల్ ఉండేదని విభజన తర్వాత ఆ అవకాశం లేదన్నారు. దీంతో తమ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్టీఆర్ హయాంలో ఎక్స్ సర్వీస్ మెన్ ఉద్యోగులకోసం 2శాతం రిజర్వేషన్ కోటా ఉండేదని, దానిని తిరిగి కొనసాగించాలని కోరారు. 191 జీవో ప్రకారం బ్యాక్‌లాగ్ పోస్టులను ఎక్స్ ఆర్మీ ఉద్యోగులకు కేటాయించాలని కోరారు.

### సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు

ఈ సందర్భంగా టి.డి.జనార్దన్ మాట్లాడుతూ రిటైర్డ్ సైనికోద్యోగుల సమస్యలకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న శంకర్‌రావును అభినంది స్తున్నా. మీమీ ప్రాంతాల్లో ఉన్న మాజీ సైనిక ఉద్యోగులను ఏకం చేసి మీ సంఘంలో చేర్చు కోండి. ఇచ్చిన అర్జీల్లో చాలా సమస్యలు నా ముందుకు వచ్చాయి. ఒక ఉద్యోగి తనకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించుకున్నారని నా ముందు ఆవేదన చెందాడు. గత ఐదేళ్ల పాలనలో రాక్షస ప్రభుత్వం ఉంది. వాళ్లు బతకడమే కాని ఎదుటి వ్యక్తులు బతికితే ఒప్పుకోరు. ఇలాం టి మీటింగ్‌లు పెట్టాలంటే పొద్దున్నే శంకర్‌రావును హౌస్ అరెస్టు చేసేవారు. అలాంటి చీకటి రోజుల నుంచి మనం బయటకు వచ్చాం. మాజీ సైనికుల సమస్యలను సీఎం చంద్ర బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తాం. నియోజకవర్గాల్లో ఉండే స్థానిక ఎమ్మెల్యేల వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరించుకోవాలి. ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా అందరి సమస్యలు పరిష్కారం కావాలి..అందరూ సంతోషంగా ఉండాలన్నదే టీడీపీ, చంద్రబాబు ముఖ్యఉద్దేశం.

### సంఘం సభ్యులు లక్ష మందికి చేరుకోవాలి

అందరి సమస్యలను చంద్రబాబు పరిష్కరిస్తారు. మిగిలిన సైనిక సంఘాల్లో ఉన్న ఉద్యోగులతో కూడా స్నేహంతో ఉండి సమస్యలు పరిష్కరించుకుంటూ మళ్లీ 2029లో కూడా టీడీపీ గెలుపు కృషిచేయాలి. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్‌కు అవకాశం ఇస్తే వాళ్లు దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయింది. ఎంతమంది ప్రాణాలు తీశారో తెలియదు. వైసీపీ నేతలు చేసిన విధ్వంసం నేడు చంద్రబాబు సరిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. నిరం తరం 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని 800 మంది సభ్యులుగా ఉన్న సంఘం అభివృద్ధి చెంది లక్ష మందితో పెద్ద బహిరంగ సభ పెట్టుకునే స్థాయికి తెచ్చేలా పనిచేయాలని కోరుకుంటున్నానని తెలిపారు.

### సైనికుల కోసం ఆనాడే ఎన్టీఆర్ విరాళాలు సేకరించారు

చైనా, భారత్ యుద్ధ సమయంలో అన్న ఎన్టీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా విరాళాలు సేకరించి సైనికుల కోసం అందించిన గొప్ప వ్యక్తి. ఎన్టీఆర్ గొప్ప మానవతావాది. ఆయన చెప్పడమే కాదు చేసి చూపించారు. నేడు పేదవాడికి ఆహార భద్రత అని ప్రపంచ దేశాలు ఘోషిస్తున్నా యి. 40 ఏళ్ల కిందటే ఎన్టీఆర్ పేదవాడికి ఆహార భద్రత కల్పిస్తూ కిలో రూ.2కే బియ్యాన్ని అందజేశారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చారు. వాటినే నేడు అన్ని ప్రభుత్వాలు అమ లు చేస్తున్నాయి. మహిళలకు ఆస్తిలో సమాన వాటా కల్పించిన ఏకైక నాయకుడు ఎన్టీ రామారావు. కోడళ్ల పేరుతో ఆస్తులు రాసి ఎన్టీఆర్ అందరికీ ఆదర్శంగా నిలిచారు. నదుల అనుసంధానం మొట్టమొదట ఎన్టీఆర్ చేశారు. కృష్ణా, పెన్నాను కలిపి రాయలసీమను సస్య శ్యామలం చేశారు. తరువాత కృష్ణా, గోదావరిని చంద్రబాబు కలిపి రాయలసీమకు నీళ్లు అందించారు. ఐటీ విప్లవంతోనే అభివృద్ధి సాధ్యమని ముందే తెలుగుజాతికి ఐటీని అందిం చిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని ఉద్ఘాటించారు.



చైతన్యరథం

# న్యాయం చేయండి.. సమస్యలు పరిష్కరించండి

- టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన అర్జీదారులు
- ఓపిగ్గా విన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- పరిష్కరించాలని ఎమ్మెల్యేలు, అధికారులకు ఆదేశాలు
- తరలివచ్చిన భూ ఆక్రమణలు, అక్రమ కేసుల బాధితులు
- ఫీజు రీయింబర్స్‌మెంట్, పెంఛన్ల సమస్యలపైనా అర్జీలు
- నామినేటెడ్ పదవులు ఆశిస్తూ పలువురు నేతల విన్నపాలు
- వైసీపీకి తొత్తులుగా ఉన్న అధికారులపై చర్యలకు ఫిర్యాదులు
- రాయలసీమ నుంచి తరలివచ్చిన వందలాది మంది ప్రజలు





మంగళగిరి(చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న వినతుల స్వీకరణ కార్యక్రమానికి పెద్దఎత్తున స్పందన వస్తోంది. శుక్రవారం కూడా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి అర్జీదారులు పోటెత్తారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వినతులను స్వీకరించారు. పరిష్కరించదగిన వినతులను సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా భూ కబ్జాలు, అక్రమ కేసులు, నిరుద్యోగ సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలు, పింఛన్ సమస్యలు, ఇళ్ల సమస్యలు, వైసీపీ హయాంలో బిల్లులు ఆగిన బాధితులు, ఉద్యోగాల నుంచి తొలగించబడిన బాధితులు, వైసీపీకి తొత్తులుగా పనిచేస్తున్న అధికారుల నుంచి ఇబ్బందులు పడుతున్న వారు పెద్దఎత్తున తరలివచ్చి అర్జీలు అందజేశారు. పలువురు వైద్యసాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌ను అభ్యర్థించారు. పార్టీ కోసం పని చేసిన నాయకులు నామినేటెడ్ పదవులు ఆశిస్తూ వినతిపత్రాలు ఇచ్చారు. రాయలసీమ నుంచి నుంచి కూడా వందల మంది అర్జీలు అందజేశారు.

### భూమి ఆన్‌లైన్ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారు

తాము ముగ్గురం అన్నదమ్ములమని... తన సోదరుల భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించి తన భూమిని ఆన్‌లైన్ చేయకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్నారని సమస్యను పరిష్కరించాలని నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన కాటసాని వెంకట రమణారెడ్డి విజ్ఞప్తిచేశారు. వెంటనే పల్లా శ్రీనివాసరావు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### ఉండటానికి ఇల్లు లేదు.. సాయం చేయండి

తనకు ఎవరూ లేరని ఉండటానికి ఇల్లు కూడా లేదని కూలీ చేసుకుంటూ బతుకుతున్న తనకు సాయం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం దొనకోట మండలం సుబ్బరాయుపల్లె నుంచి వచ్చిన వెంకటలక్ష్మి అభ్యర్థించింది. స్పందించిన పల్లా శ్రీనివాసరావు పుట్టపర్తి ఎమ్మెల్యేకు ఫోన్ చేసి ఆ మహిళకు ఒంటరి మహిళ పింఛన్‌తో పాటు ఇల్లు కట్టుకోవడా నికి ప్రభుత్వం నుంచి సాయం చేయాలని ఆదేశించారు.

### ఎస్సై అక్రమ కేసులు పెట్టి వేధించారు

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నుంచి వచ్చిన షేక్ రియాజ్ తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. వైసీపీ వైస్ ఎంపీపీ ప్రోద్బలంతో అప్పటి ఎస్సై మల్లికార్జునరెడ్డి తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తంబళ్లపల్లె నుంచి 100 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర కార్యాలయానికి వచ్చారు. నియోజకవర్గానికి ఇన్‌చార్జ్‌ను నియమించాలని, ఇంకా పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి, వైసీపీ నేతల కనుసన్నల్లో పనిచేస్తున్న అధికారులు సీఐ, ఎస్సై, ఎంపీడీవో, తహసీల్దారు, సచివాలయ ఉద్యోగులను బదిలీ చేయాలని కోరారు.

### ఇంటర్న్‌షిప్ సమస్యపై డాక్టర్ల వేడుకోలు

విదేశాల్లో డాక్టర్ చదువులు చదువుతూ కరోనా సమయంలో ఇండియాకు వచ్చిన తాము ఇంటర్న్‌షిప్ సమస్యను ఎదుర్కొంటున్నామని, తమ సమస్యను పరిష్కరించాలని పలువురు డాక్టర్లు కోరారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూవిద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తిరుపతి జిల్లా ఓజిలిలో ఎస్టీలు నిర్మించుకుంటున్న ఇళ్లను వైసీపీ నేతలు అడ్డుకున్నారని, ఆ సమస్య కోర్టులో ఉందని సమస్యను పరిష్కరించి నిరుపేద ఎస్టీలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం లేదు

కేరళలో ఇంటర్ పూర్తిచేసిన తనకు ఏపీలో ఇంజనీరింగ్ చదువుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం లేదని కదిరికి చెందిన అమృతవాణి ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి తాను కృషి చేస్తానని పల్లా హామీ ఇచ్చారు. 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అయిన పలువురు అభ్యర్థులు తమ సమస్యను చెప్పుకున్నారు. తమకు అన్యాయం జరిగిందని వెంటనే నియామకాలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు.

### ఉద్యోగాల నుంచి తొలగించారని పశు సఖీల ఆవేదన

2018లో పశు సఖీలుగా నియమితులై పాడి రైతులకు,పశు వైద్యాధికారులకు అనుసంధానకర్తలుగా పని చేసిన ఉద్యోగులు 6,400 మందిని వైసీపీ అధికారంలోకి రాగానే తొలగించారని... అందులో ఎస్సీ, ఎస్టీలే అధికంగా ఉన్నారని తూర్పుగోదావరి నుంచి వచ్చిన నల్లూరి పుష్పావతి, పల్లింట్ల కోట సత్యవతి పలువురు బాధితులు పల్లా ముందు వాపోయారు. వారిని తక్షణమే విధుల్లో తీసుకుని యధావిధిగా కొనసాగించాలని కోరారు.

### సెక్రటరీతో కుమ్మక్కై స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారు

కృష్ణాజిల్లా నాగాయలంక మండలం నంగెడ్డ గ్రామానికి చెందిన మురళీకృష్ణ తమ స్థలాన్ని పంచాయతీ సెక్రటరీతో కుమ్మక్కై పలువురు ఆక్రమించుకుంటున్నారని, ప్రశ్నిస్తే దాడులకు వస్తున్నారని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నాగవంశం కమ్యూనిటీకి చెందిన తాము బీసీ'డి'లో ఉన్నామని తమను బీసీ 'ఎ'లోకి మార్చాలని రాబిల్లి పైడిరాజు విజ్ఞప్తి చేశారు.

### సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

వినతులు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్జీదారులు సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అధికంగా భూ సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, అక్రమ కేసుల గురించి వినతులు వచ్చాయని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యల పరిష్కారా నికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తుందని, స్కిల్ సెన్సెస్ నిర్వహించి పరిశ్రమలతోపాటు ఉపాధికల్పనకు పెద్దపీట వేస్తామని వివరించారు. భూసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను తీసుకురాబోతున్నామని తద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని తెలిపారు.





# విజయవాడ సీపీని కలిసిన ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ: విజయవాడ పోలీసు కమిషనరేట్‌కు కొత్త సీపీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వి.రాజశేఖర బాబును విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.పోలీసు కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు గద్దె రామమోహన్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌తో కలిసి ఎంపి కేశినేని శివనాథ్.. సీపీ ఎస్.వి.రాజశేఖర బాబును కలిశారు.



# ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి

- వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టీడీపీకి ఆపాదించడం సిగ్గుచేటు
- మంత్రి డోలా మండిపాటు

అమరావతి(చైతన్యరథం): ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి విమర్శించారు. పల్నాడు జిల్లా వినుకొండలో వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను టీడీపీకి ఆపాదించడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తనబుద్ధి మార్చుకోలేదని దుయ్యబట్టారు. సొంత బాబాయిని చంపి నారాసుర రక్త చరిత్ర అంటూ టీడీపీపై తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ ది.

వినుకొండలో జరిగిన హత్యకు ముఖ్య కారకుడు జగనే. వైసీపీ హయాంలో హతుడు రషీద్, నిందితుడు జిలానీ మధ్య జరిగిన గొడవలపై నాడే చర్యలు తీసుకుని ఉంటే నేడు ఈ హత్య జరిగేదా? నాడు జగన్ చేసిన పాపానికి మూల్యం ఒక వ్యక్తి నిండు ప్రాణం. వైసీపీ హయాంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు.

నాడు ప్రతిపక్ష నేతల్ని బయట తిరగకుండా అడ్డుకున్న పిరికిపంద జగన్. గతంలో రాష్ట్రంలో ఏ సంఘటన జరిగినా బాధిత కుటుంబాలను ప్రతిపక్ష నేతలు పరామర్శించకుండా పోలీసులను అడ్డుపెట్టు కొని జగన్ నియంతృత్వంగా వ్యవహరించారు. కానీ నేడు టీడీపీ పాలనలో జగన్ స్వేచ్ఛగా తన పర్యటనలు చేసుకుంటున్నారు. టీడీపీ, వైసీపీ పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలి. జగన్ ఇకనైనా శవ రాజకీయాలు మానుకోవాలి, లేదంటే ప్రజలే జగన్‌ని శాశ్వతంగా రాజకీయాల నుంచి దూరం చేస్తారని ఒక ప్రకటనలో డోలా హెచ్చరించారు.

చైతన్యరథం

# ఇందుకే కదా..

# ఫేక్ జగన్ అనేది!

- భద్రత తగ్గించారని గగ్గోలు
- కండిషన్‌లో లేని కారు ఇచ్చారని పెడబొబ్బలు
- వాస్తవానికి జడ్ ప్లస్ భద్రత కల్పించారు
- మంచి ఫిట్‌నెస్‌తో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ కారు ఇచ్చారు



సఫారీ కారు బాగాలేదంటూ దిగిపోయిన జగన్

అమరావతి: జగన్ అంటే ఫేక్ ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్. తన పార్టీ పుట్టుక నుంచి..నేటి పతనం వరకు ఆయన ఫేక్ రాజకీయాలనే నమ్ముకున్నాడు. జగన్ మాట, నడక, నవ్వు, నమస్కారం కూడా ఫేక్ అని ఆయనను గమనించి వాళ్లు ఎవరైనా చెప్పగలరు. తనకు మాత్రమే ఉన్న ఫేక్ పాలిటిక్స్ పేటెంట్‌తో మరో సారి తన, తన పార్టీ ఉనికి చాటుకునే ప్రయత్నం చేశాడు. శవ రాజకీయం కోసం శుక్రవారం వినుకొండ బయలుదేరిన ఆయన పది నిమిషాలకే తనకు కండిషన్‌లో లేని కారు కేటాయించారంటూ వాహనం దిగిపోయి సొంత కారులోకి మారిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు భద్రత తగ్గించిందంటూ పెడబొబ్బలు పెట్టారు. సౌకర్యంగా లేదంటూ వాహనం మార్చుకున్న ఆయన, విషయాన్ని పక్కదారి పట్టించేలా కారు కండిషన్‌పై ఆరోపణలు చేశారు.

కండిషన్‌లో లేని వాహనాలు ఇచ్చారని, భద్రత తగ్గించారని మాజీ సీఎం జగన్, ఆయన పార్టీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పుబట్టింది. జగన్‌కు ప్రస్తుతం జడ్‌ప్లస్ సెక్యూరిటీకి ఇచ్చే భద్రత ఉందని పోలీసుశాఖ నిర్ధారించింది. బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఫిట్‌నెస్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తోసిపుచ్చింది. జగన్‌కు కేటాయించిన వాహనం పూర్తి ఫిట్‌నెస్‌తో ఉందని, కండిషన్ చూసిన తర్వాతే కేటాయించామని అధికారులు స్పష్టం చేశారు. సౌకర్యంగా లేదని జగన్ కారు దిగి... వాహనం ఫిట్‌గా లేదని ప్రచారం చేయడం తగదన్నారు. జగన్ కారు దిగిన తర్వాత అదే కాన్వాయ్‌లో ఆ వాహనం వెళ్లిందని, ఎలాంటి ఇబ్బంది రాలేదని వివరించింది.

మొదట జగన్ కార్యాలయ సిబ్బంది ఐఎస్‌డబ్ల్యు అధికారులను సంప్రదించి, బుల్లెట్ ప్రూఫ్ టాటా సఫారీ కారు బదులుగా బుల్లెట్ ప్రూఫ్ టయోటా ఫార్చ్యునర్, ప్రడో కారు కోసం అభ్యర్థించారు. మరో ప్రత్యామ్నాయం లేనందున, జగన్ తాడేపల్లిలోని తన నివాసం నుండి అదే టాటా సఫారీ బుల్లెట్ ప్రూఫ్ కారులో ఉదయం 10:05 గంటలకి బయలుదేరారు. ప్రయాణం మొదలెట్టిన 10 నిమిషాలకే, సౌకర్యంగా లేదంటూ జగన్ తన స్వంత టయోటా ఫార్చ్యునర్ కారులోకి మారారు. అయితే కారు మంచి కండీషన్లోనే వున్నది, ఎలాంటి బ్రేక్‌డౌన్ అవ్వలేదు. మాజీ ముఖ్యమంత్రికి ల్యాండ్ క్రూజర్ ప్రడో బుల్లెట్ ప్రూఫ్ కారు అలవాటై వుండటం వలన, సఫారీ కారులో ప్రయాణించడం ఆయనకు కొంచెం అసౌకర్యం అనిపించి వుండవచ్చు. కారు మార్చడానికి ఇదే కారణం. కారు బ్రేక్ డౌన్ అయింది అనే ఆరోపణ అబద్ధం అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

శవ రాజకీయానికి వినుకొండ బయలుదేరిన జగన్ కొద్ది నిమిషాలు కూడా తనకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుల్లెట్ ప్రూఫ్ కారులో కూర్చోలేకపోయాడు. ఎన్ఎస్‌జీ భద్రతలో జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు నాయుడు గత 5 ఏళ్లుగా ప్రతిపక్ష నేతగా ఇదే తరహా సఫారీ కారులో కొన్ని వేల కిలోమీటర్లు ప్రయాణించారు. కానీ ఎక్కడా తనకు కంఫర్ట్‌గా లేదు అనలేదు. నా వాహనాలు మార్చండి అని యాగీ చెయ్యలేదు. ప్రభుత్వం కక్ష కట్టింది అని రాజకీయం చేయలేదు. అప్పటికే మూడు సార్లు సీఎంగా చేసిన ఆయన ఆ వయసులో అదే తరహా వాహనంలో ప్రయాణం చేశారు. ప్రజల పక్షాన పోరాడారు. ఇంతెందుకు నంద్యాలలో అక్రమంగా అరెస్టు చేసి రోడ్డు మార్గంలో తీసుకువచ్చింది కూడా అదే తరహా సఫారీ కారులో. కానీ జగన్ మాజీ అయిన నెల రోజులకే ప్రభుత్వ కారు నచ్చలేదు. సౌకర్యవంతంగా లేదు అని దిగిపోయాడు. అంతే తప్ప ఆ కారులో ఏ సమస్యా లేదు. జగన్ దిగిన తరువాత కూడా ఆ కారు ఆ కాన్వాయ్‌ను అనుసరిస్తూ ఎలాంటి సమస్య లేకుండా వెళ్లింది. వాస్తవం ఇలాఉంటే కండిషన్‌లో లేని కారు ఇచ్చారంటూ జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

# ప్రజలు ఛీకొట్టినా జగన్‌రెడ్డికి సిగ్గురాలేదు

- జే గ్యాంగ్ రాబందుల కన్నా హీనంగా తయారైంది
- శవం ఎక్కడ దొరుకుతుందా అని వెతుకుతున్నట్లున్నారు
- జగన్ రెడ్డి ఎన్ని డ్రామాలాడినా ప్రజలు నమ్మబోరు
- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



అమరావతి(చైతన్యరథం): గుంట నక్కల కంటే హీనంగా, రాబందుల కంటే రాక్షసంగా జగన్ రెడ్డి తయారయ్యాడని రాష్ట్ర గనులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. శవం ఎక్కడ దొరుకుతుందా, ఎప్పుడు రాజకీయం చేసేద్దామా అనే ఆలోచనే తప్ప ఏ రోజూ ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని దుయ్యబట్టారు. వ్యక్తిగత కక్షలతో జరిగిన రౌడీ హత్యను కూడా రాజకీయం చేయాలనుకోవడం సిగ్గుచేటు. గత ఐదేళ్ల పల్నాడులో ఎంతటి భయానక పరిస్థితులు సృష్టించారో ప్రజలందరికీ తెలుసు. అందుకే పల్నాడు ప్రాంతంలో జగన్ రెడ్డి పార్టీని ప్రజలు ఛీత్కరించారు. ఎన్నికల తర్వాత కూడా రాజకీయ రాక్షసత్వం చాటుకుంటూనే ఉన్నారు. రాష్ట్రంలోని వ్యవస్థల్ని చక్కబెట్టే ప్రయత్నంలో ఉన్న ప్రభుత్వంపై అభాండాలు వేయడం తప్ప జగన్ రెడ్డికి మరో పని లేకుండా పోయింది. పాతకక్షలతో జరిగిన హత్యను రాజకీయం చేస్తూ.. పల్నాడులో అల్లర్లు సృష్టించే ప్రయత్నంలో భాగంగానే వినుకొండకు జగన్ రెడ్డి వెళ్లారు. ఐదేళ్లు కనీసం ప్రజల్లోకి రాని వ్యక్తి ఈ రోజు శవం కనిపించగానే వాలిపోవడం జగన్ పైశాచికత్వానికి నిదర్శనమని కొల్లు విమర్శించారు.

ఇదే పల్నాడులో మా బీసీ బిడ్డ తోట చంద్రయ్యను వైసీపీ నేతలు నడి రోడ్డుపై పీక కోసి చంపారు. కంచర్ల జల్లయ్యను రాళ్లతో కొట్టి చంపేశారు. వందలాది మందిని హతమార్చారు. చివరికి ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, బొండా ఉమా, హైకోర్టు లాయర్ పారా కిశోర్‌పై హత్యాయత్నం చేశారు. అప్పుడు కనీసం స్పందించని జగన్ రెడ్డి.. ఇప్పుడు రాజకీయం కోసం రావడానికి సిగ్గుపడాలి. తండ్రి శవాన్ని అడ్డం పెట్టుకుని పార్టీ పెట్టాడు. బాబాయి శవాన్ని అడ్డం పెట్టుకుని ముఖ్యమంత్రి అయ్యాడు. కోడికత్తి డ్రామాలాడాడు. ఇప్పుడు పాత కక్షలతో జరిగిన రౌడీ హత్యను మా ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు. జగన్ రెడ్డి ఎన్ని డ్రామాలాడినా.. ఎన్ని కుట్రలు చేసినా, ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరు. నీ డ్రామాలు, నాటకాలను నమ్మేసేందుకు ప్రజలు పిచ్చివారు కాదని గుర్తుంచుకోవాలని కొల్లు హితవు పలికారు.

# ప్రధానికి లేఖపై జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

## - పురందేశ్వరి హితవు



విజయవాడ: రాష్ట్రంలో శాంతి,భద్రతలపై ప్రధానికి లేఖ రాసిన మాజీ సీఎం జగన్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. పురందేశ్వరి ఆధ్వర్యంలో నాలుగు జిల్లాలకు చెందిన పలువురు నాయకులు శుక్రవారం బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి పురందేశ్వరి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ ప్రధాని మోదీ పై ప్రజలకు ఉన్న నమ్మకమే ఎన్డీఏ కూటమికి మూడోసారి విజయం దక్కేలా చేసిందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం మాకు ముఖ్యం అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదాన్ని కార్యాచరణలో పెడతామని స్పష్టం చేశారు.

ఐదేళ్లపాటు జగన్ అరాచక పాలన

ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. వైసీపీ పాలనలో జరిగిన దారుణాలపై జగన్ ఎప్పుడూ స్పందించలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు కాకుండానే ఏమీ లేకపోయినా ఏదో జరిగిపోతోందంటూ గగ్గోలు పెడుతున్నారన్నారు. ప్రధానికి జగన్ లేఖ రాయడం సరికాదన్నారు. జగన్ గుండెల మీద చెయ్యి పెట్టుకుని ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనని ప్రజలు మర్చిపోలేదన్నారు. తన అక్కని వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు 16 సంవత్సరాల బీసీ బాలుడిని నోట్లో గుడ్డలు కుక్కి, ఒంటిపై పెట్రోల్ పోసి కిరాతకంగా చంపారు. దీనిపై జగన్ స్పందించలేదు. కరోనా సమయంలో మాస్కులు లేవని ప్రశ్నించిన విశాఖకు చెందిన వైద్యుడిని తీవ్రంగా వేధించి ప్రాణాలు తీశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో నామినేషన్ వేయటానికి వెళ్ళిన అభ్యర్థులపై దౌర్జన్యం చేసి వారి చేతుల్లోని నామినేషన్ పత్రాలు చింపేశారు. నెల్లూరులో కత్తులతో బీజేపీ మహిళా కార్యకర్తని గాయపరిచారు. దళితులపై దాడులు, హత్యలు లెక్కలేనని జరిగాయి. వీటన్నిటిపై జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని పురందేశ్వరి హితవు పలికారు.

రాష్ట్రానికి కేంద్రం అన్ని విధాల సహకరించింది అనడానికి మెడ్ టెక్ ఉదాహరణ అని పురందేశ్వరి అన్నారు. మెడ్ టెక్ పార్క్ ఎండీ జితేంద్ర శర్మ స్వయంగా జగన్ నుండి సహకారం లేదని చెప్పారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సహకారంతోనే పురోగతి సాధించామని చెప్పారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల చేసే పసలేని విమర్శలు మానుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయం లేనిదే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రజాహిత పాలన అందిస్తారని భావిస్తున్నానన్నారు.

# ఏపీ మంత్రులతో సినీ నటుడు సుమన్ మర్యాదపూర్వక సమావేశం

*కూటమి విజయం పట్ల మంత్రులకు అభినందనలు*

***సుమన్‌ను సన్మానించిన కొల్లు రవీంద్ర***

అమరావతి (చైతన్యరథం): టాలీవుడ్ సీనియర్ నటుడు సుమన్ నేడు ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. శుక్రవారం అమరావతి వచ్చిన సుమన్... మంత్రి లోకేశ్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఎన్నికల్లో టీడీపీ కూటమి, నారా లోకేశ్ ఘనవిజయాలు అందుకోవడం పట్ల సుమన్ అభినందనలు తెలిపారు. అమరావతి వచ్చిన సందర్భంగా సుమన్ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కూడా కలిశారు. కల్తీ మద్యం కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని,ఈవిషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సుమన్ కోరారు. తన చాంబర్‌కు వచ్చిన సుమన్ ను మంత్రి కొల్లు రవీంద్ర ఘనంగా సత్కరించారు. కాగా, సుమన్ చేతికి గాయం అయినట్టు తెలుస్తోంది. ఆయన బ్యాండేజ్‌తో కనిపించారు.



## రాక్షస రాజకీయానికి కేరాఫ్ వైసీపీనే

**- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి ధ్వజం**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రాజకీయ రాక్షసత్వానికి కేరాఫ్ అడ్రస్ వైసీపీనే అని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ విమర్శించారు. హత్యలు, దాడులు చెయ్యడం వైసీపీ నేతలు పేటెంట్ హక్కుగా భావిస్తారని ధ్వజమెత్తారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వందలాదిమంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను బలి తీసుకున్నది వాస్తవం కాదా. మాచర్లలో వైసీపీ మూకల చేతుల్లో దారుణ హత్యకు గురైన చంద్రయ్య, జల్లయ్య యాదవ్ కుటుంబాలకు సమాధానం చెప్పిన తరువాత జగన్‌రెడ్డి పల్నాడు గడ్డపైకి వస్తే బాగుండేది. శవ రాజకీయాలు చేయటం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్య. ఇప్పుడు కూడా అదే పంథాను కొనసాగిస్తామంటే చూస్తూ ఊరుకోం. దెయ్యాల వేదాలు వల్లించినట్టు గా జగన్ మాటలు ఉన్నాయి. వైసీపీ నేతల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. వైసీపీ నేతలు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని, పద్ధతి మార్చుకోవాలని ఒక ప్రకటనలో కొమ్మాలపాటి హెచ్చరించారు.

## సీఎం కార్యదర్శిగా రాజమౌళి



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఏవీ రాజమౌళి నియమితులయ్యారు. కేంద్రం ఆమోదం మేరకు డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి వచ్చిన రాజమౌళి శుక్రవారం ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. రిపోర్టు చేసిన వెంటనే ఆయనకు పోస్టింగ్ లభించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర్‌ప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. టీడీపీ ప్రభుత్వంలో 2015-19 మధ్య ముఖ్యమంత్రి కార్యదర్శిగా సీఎంఓలో పనిచేశారు. ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# 22 నుండి అసెంబ్లీ సమావేశాలు



- పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయండి
- పోలీసు అధికారులకు మండలి ఛైర్మన్, శాసనసభ స్పీకర్ ఆదేశం
- భద్రతా ఏర్పాట్లపై ఛైర్మన్, స్పీకర్ సమీక్ష

అమరావతి(చైతన్యరథం): ఈ నెల 22వ తేదీ నుండి జరగనున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను శాసన మండలి అధ్యక్షుడు కే మోషేన్ రాజు, శాసన సభాపతి సీహెచ్ అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. రానున్న అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై వారు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో పోలీస్‌శాఖ ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా శాసన మండలి అధ్యక్షుడు కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు, కొంతమంది కొత్త శాసనమండలి సభ్యులు హాజరు కానున్న నేపథ్యంలో ఆయా సభ్యులను సక్రమంగా గుర్తించేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అసెంబ్లీ ప్రాంగణం అత్యంత ముఖ్యమైన సెక్యూరిటీ జోన్ అయినందున, ఎవరు బడితే వారు లోనికి ప్రవేశించకుండా, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగని రీతిలో కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అసెంబ్లీ ప్రాంగణంలోని అన్ని సీసీ కెమేరాలు సక్రమంగా పని చేసేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సెక్యూరిటీ, ఇతర బందోబస్తు నిర్వహణకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పోలీసు అధికారులు, సిబ్బందిని నియమిస్తారని, వారికి సకాలంలో తాగునీరు, ఆహారం వంటి కనీస సౌకర్యాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ ఈనెల 22 నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు సుమారు 5 రోజుల పాటు జరిగే అవకాశం ఉందని, సమావేశాలు ప్రశాంతంగా,సజావుగా జరిగేందుకు వీలుగా విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో అసెంబ్లీ సమావేశాల సమయంలో గ్యాలరీల్లోకి ప్లకార్డులతో కొంతమంది ప్రవేశించిన సంఘటనలు చూశామని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అసెంబ్లీ గ్యాలరీల్లోకి ప్రవేశించే వారిని పూర్తిగా తనిఖీ చేశాకే అనుమతించాలని స్పష్టం చేశారు. గుర్తింపు కార్డు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోనికి అనుమతించాలన్నారు.

ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు 88 మంది కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు, 9 మంది కొత్త శాసనమండలి సభ్యులు రానున్నారని, వారిని గుర్తించేందుకు అసెంబ్లీ సిబ్బందిని ప్రవేశ ద్వారాల వద్ద ప్రత్యేకంగా నియమించాలని ఆదేశించారు. సీసీ కెమేరాలన్నీ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని, బందోబస్తు నిర్వహించే పోలీస్ సిబ్బందికి, మీడియాకు తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. భద్రత విషయంలో ఏ మాత్రం రాజీ పడవద్దని పోలీస్ శాఖ అధికారులకు అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర, శాంతి భద్రతల ఐజీ శ్రీకాంత్, గుంటూర్ రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు ఎస్పీ సతీష్‌కుమార్, ఎస్పీఎఫ్ ఎస్పీ ఎం.శంకర్‌రావు, గుంటూరు అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, విజయవాడ డీసీపీ చక్రవర్తి, సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి కె.కృష్ణమూర్తి, భద్రయ్య, తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల ఒత్తిడితోనే చంద్రబాబుపై దూషణలు



**- పోలీసు అధికారుల సంఘం వివరణ**

**- టీడీపీ నేత వర్ల రామయ్యను కలిసిన సంఘం నాయకులు**

అమరావతి(చైతన్యరథం): ఏపీ పోలీసు అధికారుల సంఘం నేతలు ఇప్పుడు టీడీపీ నేతల్ని బతిమాలుకుంటున్నారు. సంఘం నేతలు శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యని కలిసి పలు విషయాలపై వివరణ ఇచ్చారు. ఉన్నతాధికారుల ఒత్తిళ్ల కారణంగానే గతంలో చంద్రబాబును దూషించాల్సి వచ్చిందని వివరణ ఇచ్చారు. గత పరిణామాలు మనసులో పెట్టుకోవద్దని, తమను క్షమించాలని కోరారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థను నాటి డీజీపీ నిర్వీర్యం చేశారని రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు అన్నారు. తమను పావులుగా వాడుకున్నారని, తాము చేసిన పనికి చాలా బాధపడ్డామని తెలిపారు. కాగా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసు అధికారుల సంఘం నేతల పేరుతో కొంత మంది చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. తొడలు కొట్టారు.. బూతులు తిట్టారు. చొక్కా విప్పితే మేమూ రౌడీలమే అన్నారు. ప్రతీ దాంట్లోనూ ముందుకొచ్చి.. వైసీపీ నేతల కన్నా ఓవరాక్షన్ చేసేవారు.

# గాలింపు చర్యల్లో వేగం పెంచండి

- అధికారులకు మంత్రి నిమ్మల ఆదేశం
- ఎంపీడీవో కుటుంబసభ్యులను కలిసి ధైర్యం చెప్పిన మంత్రి



విజయవాడ: పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవో కనిపించకుండా పోవడంపై ఏపీ జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. శుక్రవారం ఎంపీడీవో కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. నరసాపురం ఎంపీడీవో మండవ వెంకట రమణారావు గత కొద్దిరోజులుగా కనిపించకుండా పోయిన విషయం తెలిసిందే. దీంతో ఆయన కుటుంబం తీవ్ర విచారంలో మునిగింది. ఈక్రమంలో విజయవాడ శివారు కానూరులోని ఎంపీడీవో నివాసానికి మంత్రి నిమ్మల శుక్రవారం ఉదయం వెళ్లారు. వెంకట రమణరావు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన కనిపించకుండా పోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా, వెంకటరమణరావు ఆచూకీ కోసం తీసుకున్న చర్యలపై పోలీసులను ఆరాతీశారు. కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాల ఎస్పీలు, కలెక్టర్లకు మంత్రి నిమ్మల రామానాయుడు ఫోన్ చేశారు. కేసు దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏలూరు కాలువలో గాలిస్తున్నామని, ఇందులో భాగంగా డ్రోన్ల ద్వారా కాలువ వెంట శోధిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ క్రమంలో ఏలూరు కాలువలో దట్టంగా ఉన్న గుర్రపు డెక్కను తొలగించేందుకు అనుభవజ్ఞులైన లస్కర్లను పిలిపించాలని మంత్రి వారికి సూచించారు. గాలింపు చర్యల్లో వేగం పెంచాలని అధికార యంత్రాంగానికి మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# డీఎన్ఏ టెస్ట్‌తోనే వెలుగులోకి వాస్తవం

**- శాంతి భర్త మదన్ మోహన్ డిమాండ్**

విజయవాడ: దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతితో తనకు చట్టబద్ధంగా విడాకులు కాలేదని ఆమె భర్త మదన్‌మోహన్ తెలిపారు. తన భార్య శాంతికి పుట్టిన బిడ్డకు తండ్రెవరో తేలాలని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారి మదన్ మోహన్ మరోసారి మీడియా ముందుకు వచ్చారు. విజయవాడలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత రెండేళ్లుగా అమెరికాలో ఉన్నానని.. ఈ ఏడాది జనవరిలో తిరిగి వచ్చినట్లు చెప్పారు. ఇక్కడికివచ్చాక శాంతి బాగోతం బయట పడిందన్నారు. ఐవీఎఫ్ ద్వారా బిడ్డను కన్నట్లు శాంతి తొలుత తెలిపిందన్నారు. దీంతో నేను షాక్ అయ్యాను. ఐవీఎఫ్ చేయించుకోవాల్సిన అవసరమేంటని నిలదీశాను. ఈ క్రమంలో పలుమార్లు మా మధ్య వాగ్వాదం జరిగింది. ఆతర్వాత ఓసారి ఆమే స్వయంగా విజయసాయిరెడ్డి పేరు చెప్పారు. ఆయనే తనకు డోనర్ అని.. ఆయన ద్వారానే ఐవీఎఫ్ చేయించుకున్నట్లు చెప్పారు. నాకు ఆమెతో ఇప్పటికే ఇద్దరు కవల ఆడపిల్లలు ఉన్నారు. వారికి న్యాయం చేయాలని శాంతిని కోరా. విడాకుల కోసం ఆమె చాలా బెదిరించింది. కుమార్తెలు ఉన్నందున సమాధానం చెప్పాలని నిలదీశానన్నారు.

### డీఎన్ఏ టెస్ట్ చేయించాలి

విశాఖలోని శాంతి ప్రసవం జరిగిన ఆస్పత్రికి వెళ్లి అడిగితే వివరాలు ఇచ్చారు. అక్కడి కేస్ షీట్లో భర్తగా పోతిరెడ్డి సుభాష్ అనే పేరు ఉంది. సుభాష్ హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాది అని తెలిసింది. సుభాష్ తో మాట్లాడితే బిడ్డతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. శాంతి మాత్రం తన భర్త సుభాషే అని ఫొటోలు చూపిస్తున్నారు. ఈ సమస్యను ఇప్పుడు వదిలేస్తే భవిష్యత్లో అది మహావృక్షమై కూర్చొంటుంది. అందుకే దీన్ని పరిష్కరించాలి. నాతో పాటు



విజయసాయిరెడ్డి, సుభాష్‌కు డీఎన్ఏ టెస్ట్ నిర్వహించాలి. ఏడాది బాబుకు న్యాయం జరగాలి. ఆ చిన్నారికి తండ్రి ఎవరో తెలియాలి. భవిష్యత్లో స్కూల్లో చేర్పిస్తే తండ్రి స్థానంలో ఎవరి పేరు రాయాలి? ఇంతవరకు శాంతి కూడా ఆ బాబు బర్త్ సర్టిఫికెట్ తీసుకోలేదు. 2016లో నేను విడాకుల డాక్యుమెంట్‌పై సంతకం చేసినట్లు శాంతి చెబుతున్న విషయం నిజం కాదు. అది తప్పుడు డాక్యుమెంట్. కావాలంటే దాన్ని ఫోరెన్సిక్ ల్యాబుకు పంపించవచ్చు. ఈ విషయంపై ఏపీ హోంమంత్రి, డీజీపీని కలిశాను. నిజానిజాలను తేలుస్తామన్నారని మదన్‌మోహన్ తెలిపారు.

### విజయసాయిపై ఫిర్యాదు

వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డిపై తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో మదన్ మోహన్ ఫిర్యాదు చేశారు. విజయసాయి రెడ్డి, శాంతికి సంబంధం ఉందని, శాంతికి పుట్టిన బిడ్డకు, విజయసాయికి డీఎన్ఏ టెస్ట్ చేయించి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా తనకు విజయసాయిరెడ్డి సహా మరికొంత మంది వ్యక్తులతో ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని మదన్ మోహన్ ఫిర్యాదు చేశారు.

చైతన్యరథం

## వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యకు
# రాజకీయ రంగు పులమడం సిగ్గుచేటు
### జగన్ పై మండిపడ్డ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): వ్యక్తిగత కక్షలతో జరిగిన గొడవలకు రాజకీయ రంగు పులమడం సిగ్గుచేటు అని, జగన్ ఐదేళ్ల పరిపాలనంతా హత్యా రాజకీయాలేనని టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారని, తన సొంత బాబాయిని హత్య చేసి టీడీపీపై తోసేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని మండిపడ్డారు. వినుకొండలో జరిగిన హత్యను సైతం టీడీపీపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని, వైసీపీ కార్యకర్తలు గంజాయి మత్తులో దాడులకు పాల్పడితే టీడీపీపై బురదజల్లే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా లభ్యం కావడంతో యువత పెడదారిన పడ్డారని అన్నారు. శవాల పునాదులపై పుట్టిన పార్టీ వైసీపీ అని... అలాంటి పార్టీ తన ఉనికిని కాపాడుకోవడం కోసం శవరాజకీయం చేస్తుందన్నారు. నిజంగా జగన్‌రెడ్డికి ప్రేముంటే టీడీపీ కార్యకర్తలు ఇబ్రహీం, జల్లయ్య, చంద్రయ్య లాంటి వారిని చంపినప్పుడు ఎందుకు వారి కుటుంబాలను ఓదార్చలేదని ప్రశ్నించారు. అధికారంలోకి రావడం కోసం నాడు కోడికత్తి, వివేకా హత్యను ఉపయోగించుకున్న జగన్... ఇప్పటికి వివేకా హత్య కేసులో తన చెల్లికి న్యాయం చేయలేదన్నారు. వైసీపీ పాలనలో రౌడీలను ప్రోత్సహించిన జగన్... నేడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని. జగన్‌రెడ్డి బతుకుంతా హత్యలు, అబద్ధాలు, తప్పుడు ప్రచారమేనన్నారు. వైసీపీ పాలనలో జరిగిన హత్యలపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము వైసీపీ నేతలకు ఉందా? అని ప్రవీణ్ కుమార్ సవాల్ చేశారు.

# రాష్ట్రాభివృద్ధి రొట్టె పట్టుకున్న మంత్రి నారాయణ



- ప్రజలందరిపై అల్లాహ్ దయ ఉండాలి
- దర్గా అభివృద్ధి జరిగింది ఒక్క టీడీపీ హయాంలోనే
- బారాషహీద్ దర్గా అభివృద్ధిని విస్మరించిన వైసీపీ ప్రభుత్వం
- రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా... దర్గా అభివృద్ధి కోసం సీఎం రూ. 5కోట్లు మంజూరు

నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు బారాషహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ సందర్భంగా... స్వర్ణాల చెరువులో రాష్ట్ర పురపాలక శాఖామంత్రి పొంగూరు నారాయణ రాష్ట్రాభివృద్ధి రొట్టెను పట్టుకున్నారు. రాష్ట్రం బాగా అభివృద్ధి చెందడంతోపాటు ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. నెల్లూరు బారాషహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగలో.... ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి నారాయణ పాల్గొన్నారు. ముందుగా మంత్రి నారాయణకి దర్గాకమిటీ చైర్మన్, సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో నారాయణ పర్యటిస్తూ భక్తుల్ని ఆప్యాయంగా పలకరించారు. ఏర్పాట్లు ఎలా ఉన్నాయని భక్తుల్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు చాలా బాగున్నాయని మంత్రికి భక్తులు తెలియజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం... ఎమ్మెల్యేలు, ఎంపీ,టీడీపీ నేతలతో కలిసి మంత్రి నారాయణ రాష్ట్రాభివృద్ధి రొట్టెను పట్టుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ఈ నెల 17వ తేదీన ప్రారంభమైందన్నారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పండుగకి భక్తులు అశేషంగా వస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ రోజు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి నుంచి వర్చువల్‌గా పండుగ ఏర్పాట్లను పరిశీలించడంతో పాటు... భక్తులతో మాట్లాడడం జరిగిందన్నారు. 2014కి ముందు బారాషహీద్ దర్గాలో డెవలప్‌మెంట్ పూర్తిగా జీరో అన్నారు. ఇదే స్వర్ణాల చెరువులో లారీలు, కార్లు, బస్సులు శుభ్రం చేసుకునే వారని గుర్తు చేశారు. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక... నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎంతో పవిత్రమైన ప్రదేశంగా బారాషహీద్ దర్గాని... ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రధానంగా దర్గా ఆవరణలో మరుగుదొడ్లు, ఘాట్, భక్తులకి అనేక వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆనాడు దర్గాలో ప్రార్థనా మందిరం నిర్మించాలని... రొట్టెల పండుగకి చంద్రబాబు వచ్చారని, అప్పుడే దర్గా అభివృద్ధికి రూ.20 కోట్లు మంజూరు చేశారన్నారు. కానీ ఆ పనులను గత ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. శుక్రవారం జరిగిన వర్చువల్ కార్యక్రమంలో వెంటనే ఆ పనులను పూర్తి చేయాలని... అందుకు సంబంధించి రూ.5 కోట్లు చంద్రబాబు విడుదల చేశారని అన్నారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ భక్తుల తరఫున సీఎం చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఎందుకంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అని...ఏ శాఖలోనూ పైసా లేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలంగా ఉందన్నారు. ఇటువంటి పరిస్థితిలో కూడా రూ.5 కోట్లు మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తరువాత... ముస్లిం మత పెద్దలతో, కమిటీ సభ్యులు, వక్ఫ్ బోర్డు సభ్యులు, నాయకులతో మాట్లాడి ఒక ప్రణాళికంగా ముందుకెళ్లి దర్గాని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. రొట్టెల పండుగకి తెలుగుదేశం ప్రభుత్వమే రాష్ట్రపండుగగా చేసిందన్నారు. ఈ పండుగని ఇంటర్నేషన్ పండుగగా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. రొట్టెల పండుగపై భక్తులకి ఎంతో నమ్మకం ఉందన్నారు. వారి కోర్కెలు తీరడంతోనే ఏడాదికేడాది భక్తులసంఖ్య గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. తదనంతరం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యేలు కోటంరెడ్డి, ప్రశాంతిరెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధలు ప్రసంగించారు.

# జస్టిస్ ఏవీ రవీంద్రబాబు సేవలు ప్రశంసనీయం

## - హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్

అమరావతి(చైతన్యరథం): అంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తిగా జస్టిస్ ఏవీ రవీంద్రబాబు అందించిన సేవలు ప్రశంసనీయమైనవని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కొనియాడారు. జస్టిస్ ఏవీ రవీంద్రబాబు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో శుక్రవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రబాబు సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. 1962లో పూర్వపు ప్రకాశం జిల్లా అద్దంకి మండలం తిమ్మాయపాలెం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన జస్టిస్ రవీంద్రబాబు ప్రకాశం జిల్లాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన పిదప నెల్లూరు లోని విఆర్ న్యాయ కళాశాలలో న్యాయశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశారన్నారు. జూన్ 1988, జూన్‌లో ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారన్నారు. చీరాలలో పేరుమోసిన లాయర్ అయిన లేటు ఎమ్ఆర్ చౌదరి దగ్గర ప్రాక్టీస్ ప్రారంభించి, తదుపరి ప్రాక్టీసును అద్దంకి పట్టణానికి మార్చారన్నారు. 1994 మే నెలలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ గా ఎంపికై పలు ప్రాంతాల్లో పనిచేసి, 2005 లో సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది, 2012 లో డిస్ట్రిక్టు అండ్ సివిల్ జడ్జిగా నియమించబడ్డారన్నారు. తరువాత ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు జడ్జిగా పదోన్నతి పొందారన్నారు. 2021, డిసెంబర్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిజిస్ట్రారు జనరల్‌గా నియమితులయ్యారన్నారు. 2022 ఆగస్టులో



హైకోర్టులో జడ్జిగా పదోన్నతి పొంది న్యాయమూర్తిగా విశిష్ట సేవలందించారని ప్రశంసించారు. న్యాయవృత్తిలో మూడు దశాబ్దాల పాటు సేవలు అందజేసిన జస్టిస్ రవీంద్రబాబు ఎన్నో క్లిష్టమైన కేసులను ఎంతో సునాయాసంగా పరిష్కరించారన్నారు. చట్టాల రూపకల్పనలో పలు కమిటీల్లో సభ్యులుగా పరిపాలనా వ్యవస్థను మెరుగుపర్చడంలో ఎంతగానో దోహదపడ్డారని అభినందించారు. న్యాయసేవలో ఎనలేని అనుభవాన్ని గడించిన జస్టిస్ రవీంద్రబాబు.. న్యాయాధికారులకు, భవిష్యత్ తరాల న్యాయవాదులకు, విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇస్తూ మార్గదర్శనం చేయాలని కోరారు. సిటింగ్ జడ్జిగా మాతో పనిచేసిన జస్టిస్ రవీంద్రబాబు మా కుటుంబ సభ్యులుగా ఎప్పటికీ మా హృదయాల్లో నిలిచిపోతారనే అభిప్రాయాన్ని జస్టిస్ ఠాకూర్ వ్యక్తం చేశారు.

పదవీ విరమణ చేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ రవీంద్రబాబు మాట్లాడుతూ న్యాయమూర్తిగా తన కెరీర్‌లో సహాయ సహకారాలు అందించిన ప్రస్తుత ప్రధాన న్యాయ మూర్తితో పాటు పూర్వపు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయవాదులు, తన పేషీ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బెంచ్ లో సిటింగ్ జడ్జిగా చివరిరోజు అవుతున్న నేపథ్యంలో భావోద్వేగానికి గురవుతున్నట్లు తెలిపారు. క్రింద స్థాయి నుండి ఈ స్థాయికి చేరుకుని మూడు దశాబ్దాలకు పైబడి న్యాయ సేవలు అందజేసిన న్యాయవ్యవస్థలో తన ప్రయాణం శుక్రవారంతో ముగుస్తున్నదన్నారు. తన తీర్పులకు సంబంధించిన కేసుల్లో 90 శాతం కేసులు ఎంతో పోటీతత్వంతో కూడుకున్నవని, అన్నిస్థాయి పరిశీలనల్లో ఈ తీర్పులు చెక్కుచెదరకుండా నిలబడినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. న్యాయమూర్తిగా ఎన్నో క్లిష్టమైన కేసులకు సంతృప్తికర స్థాయిలో తీర్పులు ఇచ్చామన్నారు. తీర్పు ఫలితాలను ఆశించకుండా బార్ సభ్యులు ఎంతగానో సహరించారని, ఇది ఎంతో శుభపరిణామని అభినందించారు. పలు కారణాల వల్ల క్రిమినల్ కేసులు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉండిపోతున్నాయని, వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. సమాజాభివృద్ధి అనేది శాంతి భద్రతలను సక్రమంగా నిర్వహించడం వల్లే సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సి ఉందన్నారు.

అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చిదంబరం, ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి , అడిషనల్ సొలిసిటర్ జనరల్, తదితరులు మాట్లాడుతూ జస్టిస్ ఏవీ రవీంద్రబాబు పలు క్రిమినల్ కేసుల్లో స్పష్టమైన తీర్పులు ఇవ్వడమే కాకుండా, సివిల్, క్రిమినల్ చట్టాలకు సంబంధించి అనేక అంశాల్లో చురుకైన పాత్రపోషించి న్యాయ వ్యవస్థకు మంచి సేవలు అందించారని కొనియాడారు.

అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు, ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఏపీ జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# సీఎం వర్చువల్ మీటింగ్‌లో ఎంపీ వేమిరెడ్డి

- అమరావతి నుంచి వర్చువల్ గా రొట్టెల పండుగపై సమీక్ష నిర్వహించిన సీఎం
- మీటింగ్ లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, రాష్ట్ర మంత్రులు నారాయణ, ఆనం, ఎమ్మెల్యేలు



నెల్లూరు (చైతన్యరథం): ప్రఖ్యాత బారా షహీద్ దర్గాలో నిర్వహించే రొట్టెల పండుగను భవిష్యత్తులో అంతర్జాతీయ పండుగగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం నెల్లూరు లోని బారా షహీద్ దర్గాలో... రొట్టెల పండుగ ఏర్పాట్లు, వసతులు, పండుగకు వచ్చిన భక్తులతో సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా మాట్లాడారు. రొట్టెల పండగ విశేషాలను, వారి అభిప్రాయాలను భక్తులతో మాట్లాడి తెలుసుకున్నారు. దర్గా ఆవరణలో ఏర్పాటు చేసిన వసతులపై మంత్రి నారాయణ సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... దర్గా అభివృద్ధికి రూ.5 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ రొట్టెల పండుగను భవిష్యత్తులో అంతర్జాతీయ పండుగగా నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వర్చువల్ మీటింగ్ లో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జేసీ సేదు మాధవన్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థికంగా నష్టాల్లో ఉన్నా ముఖ్యమంత్రి రొట్టెల పండుగకు సహకరించడం గొప్ప విషయమన్నారు. పండుగ సందర్భంగా వర్చువల్‌గా భక్తులతో మాట్లాడిన ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడేనన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా చేసి కృషి చేశారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం రొట్టెల పండుగను విస్మరించిందని విమర్శించారు. సీఎం చంద్రబాబు స్థానికంగా ప్రార్థన మందిరం కోసం 5 కోట్లు నిధులను మంజూరు చేయడం శుభపరిణామమన్నారు. భవిష్యత్తులో రొట్టెల పండుగను అంతర్జాతీయ పండుగగా మారుస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడంపై జిల్లా ఎంపీ, మంత్రులు, ఎమ్మెల్యేల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం) : ఎచ్చెర్ల హెడ్ క్వార్టర్‌లో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పూర్తిగా పాడైపోయిన మరుగుదొడ్లను తక్షణమే మరమ్మతులు చేపట్టించాలని సంబంధిత అధికారులను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సూచించారు. పాడైపోయిన మరుగుదొడ్లతో బాలికలు ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకున్న తక్షణమే శుక్రవారం ఎచ్చెర్ల హెడ్ క్వార్టర్‌లో గల సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను అప్పలనాయుడు సందర్శించారు. విద్యార్థులతో అప్పలనాయుడు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకొని, తల్లిదండ్రులతో పాటు తాము ఉన్న ప్రాంతానికి మంచి గుర్తింపు తేవాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సంఘటనల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. తను అందుబాటులో ఉంటానని, అవసరమైతే సమస్యలను తన దృష్టికి తేవచ్చునని బాలికలకు తెలిపారు.

## శవాల మీద పేలాలు ఏరుకునే వ్యక్తి జగన్

- మండిపడ్డ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



బెంగళూరు (చైతన్యరథం) : బెంగళూరు ప్యాలస్‌లో 40 రోజులు డ్రామాలాడి శవాల మీద పేలాలు ఏరుకునేందుకు జగన్మోహన్ రెడ్డి బయలుదేరాడని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. "శాసనసభలో చర్చలు చేయడానికి ధైర్యం లేక ఢిల్లీలో డ్రామాలాడటానికి వెళ్తావా సిగ్గుందా? శాసనసభలో శ్వేతపత్రంపై చర్చకు పెడుతున్నాం మాట్లాడమని ప్రభుత్వం చెప్పింది. 164 సీట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పడి 40 రోజులు కాలేదు. రాష్ట్రం ముందుకెళ్లాలని అందరూ కోరుకుంటుంటే నీకు రాష్ట్రపతి పాలన కావాలా?" అని దేవినేని ఉమా మండిపడ్డారు. ఆనాడు పల్నాడు బయలుదేరుతున్న చంద్రబాబునాయుడు, లోకేష్, మమ్మల్ని అందరినీ కూడా జగన్మోహన్‌రెడ్డి పోలీసు యంత్రాంగం గేట్లకు తాళ్లు కట్టి బయటకు రానివ్వలేదు. రాష్ట్రంలో విధ్వంసకర రాజకీయాలకుజగన్మోహన్ రెడ్డి తెరలేపాడు. శాంతి భద్రతల చర్చ జరుగుతుందని ఏ రోజు వార్తలు వచ్చాయో ఆరోజే మిథున్ రెడ్డి రెడ్డప్పను కలవడానికి వెళ్లాడు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన దాడిని రాజకీయ రంగు పులిమి విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. నువ్వు చేసిన ఆర్థిక విధ్వంసం ఎన్ని కోట్లు తీసుకువెళ్లారో ఎన్ని కోట్లు ఎవరికి ఇచ్చారో ఆర్థిక శాఖ లెక్కలు తీస్తుంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడడంలో పరిశ్రమలు తీసుకురావడంలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బ్రహ్మాండంగా ముందుకెళ్తుందని దేవినేని ఉమా వెల్లడించారు.

## ఆక్వా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వాసంశెట్టి సుభాష్



రామచంద్రపురం (చైతన్యరథం): నియోజవర్గం లోని మూడు మండలాల ఆక్వా రైతుల సమావేశం రామచంద్రపురం పట్టణంలోని లైన్స్ కళ్యాణ్ మండపం లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. ఆక్వా రైతులు వారి సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తానని అదేవిధంగా ఆక్వా రైతులు వ్యవసాయాన్ని నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే చేయాలని తెలియజేశారు రైతులు వారి సమస్యల పట్ల మంత్రి సుభాష్‌కి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు మూడు మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం

- కోవూరు, కొత్తవంగల్లు స్కూల్స్‌లో విద్యా కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- వీపీఆర్ ట్రస్ట్ సహకారంతో కోవూరు బాలికల హాస్టల్ కు ఇన్వర్టర్ మరియు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



కోవూరు (చైతన్యరథం): నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నత విద్యా ప్రమాణాలకు నిలయాలు కానున్నాయని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు బాలికల పాఠశాల మరియు కొడవలూరు మండలం కొత్త వంగల్లు హై స్కూల్స్ లో జరిగిన విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజల్వన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభావేదిక పై నుంచి నేరుగా విద్యార్థినుల వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్కూలు మరియు హాస్టళ్ళలో ఎదురుకుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరెంటు పోతే చదువు కోనేందుకు ఇబ్బందిగా ఉందన్న విద్యార్థినుల సమస్య పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్వంత నిధులతో హాస్టల్ కు ఇన్వెర్టర్ చేసేలా సిబ్బందిని ఆదేశించారు. హాస్టల్లో ఫ్యాన్ల రిపేర్లు, బ్లాక్ బోర్డులు, తరగతి గదుల్లో పెచ్చులూడిన స్లాబ్లకు మరమ్మత్తులు చేసేందుకు అధికారులను ఆదేశించారు. వీపీఆర్ ఫౌండషన్ సహకారంతో బాలికల పాఠశాలలో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు కిట్లు పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సాహించడం తనకెంతో ఇష్టమన్నారు. దాదాపు 300 మందికి ఉచిత విద్‌అందించే వీపీఆర్ విద్యాలయానికి కరస్పాండెంట్ గా సేవలందిస్తున్న తన అనుభవాలను వివరించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏ అవసరం వచ్చినా ఎమ్మెల్యే అయిన తనను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని సంప్రదించాలన్నారు. రాష్టంలో విద్యారంగానికి పెద్ద పీట వేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబుకార్యాచరణ రూపొందిస్తున్నారని విద్యాశాఖ మాత్యులైన నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పెట్టనుందన్నారు. పిల్లలకు విద్యతో పాటు నైతిక విలువల బోధన చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. ప్రతి ఒక్కరు పిల్లలను చదివించి భావి పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. విద్యా బోధనలో ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని కోరారు. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే మార్గమని తల్లి తండ్రులు సైతం ఈ వాస్తవాన్ని గ్రహించి పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు.



రైతులెవరూ అధైర్యపడవోద్దు.. ప్రతీ అధికారి అందరికీ అందుబాటులో ఉండాలని ,ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటాను

\- బందారు సత్యానందరావు

# పిచ్చిపిచ్చిగా వాగితే నాలుక కోస్తాం

- ప్రజలు కొట్టిన దెబ్బకు వైసీపీ నాయకులు మతి భ్రమించింది
- పుంగనూరు ప్రజలు ఛీ కొట్టిన పెద్దిరెడ్డికి, మిథున్ రెడ్డికి సిగ్గు రాలేదా?
- వైసీపీ నాయకుల తీరుపై ధ్వజమెత్తిన టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న



**విజయవాడ (చైతన్యరథం):** పెద్దిరెడ్డి, మిథున్ రెడ్డి, వైసీపీ నేతలు ప్రజల వద్ద దోచుకున్న డబ్బులను తిరిగి ప్రజలకే పంచి క్షమాపణలు చెప్పాలని ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్‌ఛార్జ్, టీడీపీ సీనియర్ నేత బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. పుంగనూరులో తండ్రి కొడుకులపై దాడి చేసింది తెలుగుదేశం కార్యకర్తలు కాదన్నారు. ఏపీ మొత్తం పెద్దిరెడ్డి గనుల శాఖ మంత్రిగా న్యాయబద్ధంగా వ్యాపారాలు చేసేవారి వద్దనుండి దౌర్జన్యంగా వారి వ్యాపారాలను లాక్కున్నారని వెంకన్న ఆరోపించారు. ఎన్నికల సమయంలో పెద్దిరెడ్డి సొంత ఊరైన తుంగనూరులో కిరాయి రౌడీలు చేత బాబుపై దాడి చేయించింది కూడా పెద్దిరెడ్డేనని వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బు మదంతో అబ్బా కొడుకులు దాడులు చేయిస్తున్నారని, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లను ఓడించడానికి డబ్బులు వెదజల్లారన్నారు. అయినా ప్రజలు అబ్బా కొడుకుల కుట్రను తిప్పి కొట్టారని పేర్కొన్నారు. మిథున్ రెడ్డి చేసిన నిర్వాకం ప్రజలు చూశారని.. వైసీపీ కార్యకర్తలే ఆయనకు అండగా నిలవలేదన్నారు. అబ్బా కొడుకుల అవినీతితో ఆ పార్టీ వాళ్లే ఆశ్చర్యపోయారన్నారు. మీ నియోజకవర్గంలో ప్రజలే మిమ్మల్ని ఛీ కొడుతున్నారన్నారు. వెయ్యి తరాలు తిన్నా... తరగని సంపదను పెద్దిరెడ్డి దోచుకున్నారని బుద్దా వెంకన్న అన్నారు. పుంగనూరు ప్రజలు మిథున్ రెడ్డిని ఛీ కొట్టారన్నారు. మైనింగ్ గనులను ప్రజలకు అప్పగించాలన్నారు. చంద్రబాబు దాడి చేయించారని చెప్పడం సిగ్గు చేటని బుద్దా వెంకన్న అన్నారు. నిజంగా మేము తలచుకుంటే మీరు ఇలా తిరుగుతారా? అని ప్రశ్నించారు. మా నాయకుడు సంయమనంతో ఉండాలని చెప్పారు కాబట్టి సైలెంట్‌గా ఉన్నామన్నారు. లోకేష్ రెడ్‌బుక్ పేరు చెబితేనే భయ పడుతున్నారన్నారు. ఆ బుక్‌లో పేర్లు ప్రకటిస్తే.. ఇక మీ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పుడు అయినా పెద్దిరెడ్డి బుద్ధి తెచ్చుకోవాలన్నారు. కొడాలి నాని ఒక వెధవ అని.. వాడు లాక్కున్న థియేటర్ అసలు యజమానులకు అప్పగించారన్నారు. ఇది రావణ కాష్టం ఎలా అవుతుందో నాని చెప్పాలన్నారు. ఇది రామరాజ్యమని... మీరు నడిపింది రావణ కాష్టమని.. మీరు పిచ్చి పిచ్చిగా వాగితే నాలుక కోస్తామని పేర్కొన్నారు. ప్రజలు కొట్టిన దెబ్బకు వైసీపీ నాయకులకు మతి భ్రమించిందని బుద్దా వెంకన్న పేర్కొన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే బడేటి చంటి సూచన



**ఏలూరు (చైతన్యరథం):** అల్పపీడన ప్రభావంతో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఏలూరు నియోజకవర్గ ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. ఏలూరు పవర్‌పేటలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి విపత్కర సమయంలో ప్రభుత్వం తరపున చేపట్టాల్సిన సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నామని, ఆ పరిస్థితులు ఉత్పన్న కాకుండానే గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్త పాలనా కాలంలో అధ్వాన్నంగా తయారైన పరిస్థితులను అధికారంలోకి వచ్చిన నెలరోజుల వ్యవధిలోనే నగరంలోని రోడ్లు, డ్రైన్లను 90శాతం చక్కదిద్దామని అన్నారు. మిగిలిన 10శాతం పరిస్థితుల మెరుగుదలకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే ఖాళీ స్థలాల యజమానులు సైతం తమ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా మెరక చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రజలు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు సైతం పాటించాలని ఎమ్మెల్యే చంటి సూచిం చారు. సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, ఏలూరు పార్టీ అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ నెరుసు గంగరాజు, మాజీ కార్పొరేటర్ గుడవల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు

- వినియోగదారులకు అందజేసిన ఎం.ఎం కొండయ్య



**చీరాల (చైతన్యరథం):** వినియోగదారులకు తక్కువ ధరకే బియ్యం, కందిపప్పు అందివాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని శుక్రవారం ఎం.ఎం కొండయ్య ప్రారంభించారు. వేటపాలెం గడియారం స్తంభం నందు ప్రజలకు అందుబాటులో నిత్యవసర వస్తువులు ఏర్పాటు చేసిన కేంద్రంను ప్రారంభించిన ఆయన వినియోగదారులకు బియ్యం, కందిపప్పు అందజేశారు. బియ్యం కిలో రూ. 49, ముడి బియ్యం కిలో రూ. 48, దేశివాలి కందిపప్పు కిలో రూ.160, చొప్పున విక్రయిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రైస్ దాల్ మిల్లర్ అసోసియేషన్ లాభాల్లో కొంత తగ్గించుకుని తక్కువ ధరకు బియ్యం కందిపప్పు ఇవ్వటం అభినందనీయమన్నారు. ఎవరైనా సరే ఆధార్ కార్డు చూపించి బియ్యం కందిపప్పు కొనుగోలు చేయవచ్చునన్నారు. ఎక్కడైనా అక్రమ నిలువలు కృత్రిమ కొరత సృష్టిస్తే ఉక్కు పాదం మోపుతానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యువజన విద్యార్థి నేతలపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలి

- డీజీపీ ద్వారకా తిరుమలరావును కోరిన గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ

**మంగళగిరి (చైతన్యరథం):** రాష్ట్రంలో యువజన విద్యార్థి నేతలతో పాటు అమరావతి రైతులు, నల్లమడ రైతులతో పాటు ప్రజాసంఘాలు, మీడియా అధినేతలు సోషల్ మీడియా కార్యకర్తల పైన గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను త్వరితగతిన విచారణ చేసి తొలగించాలని, ఓడిపోయాక మీడియా యాజమాన్యాలపైన బెదిరింపులకు పాలపడుతున్న వైసీపీ ముఖ్యనాయకులు అడ్డుకట్ట వెయ్యాలని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావుని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కోరారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్ ద్వారకా తిరుమలరావు ని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మంగళగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... గడచిన అయిదు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ తెలుగుదేశం - జనసేన కార్యకర్తలతో పాటు యువత విద్యార్థులు నిరుద్యోగులు, అమరావతి రైతులతో పాటు నల్లమడ రైతాంగం, వివిధ ప్రజాసంఘాల నాయకులపైనా సామజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టారంటూ ఏపీ సీఐడీతో ఎన్నో అక్రమ కేసులు విధించి ఎన్నో వేధింపులకు పాల్పడ్డారని తెలిపారు. ఈ క్రమంలో



తెలుగుదేశం- జనసేన- బీజేపీ కూటమితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువనేత మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, హోమ్ మంత్రి వంగలపూడి అనిత పర్యవేక్షణలో రాష్ట్రంలో టీడీపీ, జనసేన కార్యకర్తలతో పాటు యువజన విద్యార్థి నిరుద్యోగులు అమరావతి రైతులు, నల్లమడ రైతులతో పాటు ప్రజాసంఘాలు మీడియా ప్రతినిధుల సోషల్ మీడియా కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను త్వరితగతిన తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎందరో యువత విద్యార్థులు ఉన్నత చదువులకి విదేశాలకు వెళ్లకుండా కేసులు అడ్డంకిగా మారటంతో పాటు వారి భవిష్యత్ అయోమయానికి గురి అవుతున్నారని తెలియజేసారు. ఇందుకు డీజీపీ ద్వారకా తిరుమలరావు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ప్రభుత్వంతో చర్చించి అక్రమ కేసులు తొలగింపు దిశగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు.

## మొండిగేటు రైల్వే అండర్ డ్రైన్ కాలువ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి

- దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణను కోరిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు తూర్పు నియోజకవర్గానికి అత్యవసరంగా ఉన్న మొండిగేటు రైల్వే అండర్ డ్రైన్ కాలువ వెడల్పు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాటనికి తగు చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహమ్మద్ నసీర్ దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ రామకృష్ణని కోరారు. శనివారం గుంటూరు పట్టాభిపురంలోని డిఆర్ఎం ఆఫీసులో మర్యాదపూర్వకంగా డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణని కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 70% ఏరియా డ్రైనేజీ మొత్తం ఈ మొండి గేటు రైల్వే అండర్ బ్రిడ్జి నుండి పారుదల అవుతుందని, ఈ రైల్వే అండర్ డ్రైన్ వెడల్పు లేకపోవడం వలన మురికి నీరు వెనుకకు తన్నుతున్నందువల్ల రైల్వే ట్రాక్ మునిగిపోయి రైల్వే ట్రాక్ పాడయ్యే పరిస్థితులు ఉన్నాయని, వెంటనే ఈ బ్రిడ్జిని వెడల్పు చేసి నూతనంగా నిర్మించవలసిన అవసరం ఉందని దీనికి అవసరమైన 9 కోట్ల రూపాయలను సగం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ వారు, మిగిలిన సగం రైల్వే వారు నిధులు మంజూరు చేయాలని, రెండు డిపార్ట్మెంట్ లవారిని సమన్వయం చేసుకొని నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు.



దీనికి సానుకూలంగా స్పందించిన డిఆర్ఎమ్ ప్రతిపాదనలు రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్, సికింద్రాబాద్ వారికి పంపి నిధులు మంజూరు చేయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఉచిత ఇసుకపై వైసీపీ అసత్యాలు ప్రచారం

- మండిపడ్డ టీడీపీ మహిళా నేత లక్ష్మీ

**అమరావతి (చైతన్యరథం):** వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోకుంటే... ఇకపై వారికి సింగిల్ డిపాజిట్ సీట్లు కూడా రావని టీడీపీ మహిళా నేత లక్ష్మీ వ్యాఖ్యానించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత ఇసుక విధానంపై నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రంలో ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తుంటే వైసీపీ నేతలు మాత్రం అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ఇంకా మొదలు పెట్టక ముందే ప్రజల్లో నమ్మకం మొదలైందని, మాట ఇచ్చి మాట తప్పి మడమ తిప్పే వ్యక్తి జగన్ రెడ్డి అని మండిపడ్డారు. ఇచ్చిన మాట కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, అధికారంలోకి వచ్చిన 33 రోజుల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ఒక్కొక్క పథకం అమలు చేస్తుంటే.. ప్రజల నుండి పెద్దఎత్తున ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లభిస్తుందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఆగష్టు 15వ తేది నుంచి పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

చైతన్యరథం



గత ప్రభుత్వంలో ఆకాశాన్నంటిన నిత్యావసరాల ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు పాచిపెంటలో పౌరసరఫరాల శాఖ ద్వారా రైతు బజార్ సంస్థాగత రిటైల్ దుకాణం ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి.

# ఫ్రైడే - డ్రై డే తో దోమల నియంత్ర చర్యలు

- అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎం.పి కేశినేని శివనాథ్

విజయవాడ తూర్పు (చైతన్యరథం): చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి రావడంతో పరిశుభ్రతకు పటిష్టమైన చర్యలు తీసుకుంటురని, అందులో భాగంగా ప్రతి శుక్రవారం డ్రై డేగా ప్రకటించి అధికారులను, ప్రజలను సమన్వయం చేసి దోమల నియంత్రణ ద్వారా వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ శ్రీనివాసనగర్లో ఫ్రై డే డ్రై డే అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎం.పి కేశినేని శివనాథ్ లు పాల్గొన్నారు. అనంతరం రూ.20 లక్షలతో పరమేశ్వరరావు రోడ్డు నిర్మాణ పనులను భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకూడదని గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దోమలపై దండయాత్ర పేరుతో దోమల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పుడు వైఎస్సార్సీపీ నాయకులు ఎగతాళి చేశారన్నారు. ఆనాడు చంద్రబాబు తీసుకున్న ప్రత్యేక కార్యక్రమం వల్లనే ప్రజలకు డెంగ్యూ, ఇతర వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు వంటి విజన్ ఉన్న నాయకుడు చేసే పనులన్ని విజయవంతం అయి మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. చంద్రబాబు నాయుడిని ఎగతాళి చేయడమే పనిగా వైఎస్సార్సీపీ నాయకులు పెట్టుకున్నారన్నారు. దోమలకు నిలయంగా ఉండే ప్రాంతాలైన డ్రైనేజీలను క్లీనింగ్ చేయడం, భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పొంగకుండా కార్పోరేషన్ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎంపి కేశినేని శివనాథ్ సహకారంతో రాజధాని విజయవాడ నగరంలోని ప్రతి రోడ్డు సీసీ రోడ్డుగా మార్చడం, భూగర్భ డ్రైనేజీ సౌకర్యం కల్పించడంతో పాటుగా స్టామ్ వాటర్ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. పరమేశ్వరరావు రోడ్డు నుంచి మహానాడు రోడ్డు వరకు రూ.20 లక్షలతో రోడ్డు నిర్మాణం పనులు చేపట్టామన్నారు.




ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హాయంలో తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పడకేసిందని, గద్దె రామ్మోహన్ మూడో సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని చెప్పారు. గెలిచిన రోజు నుంచి ఈ రోజు వరకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నిత్యం ఏదో ఒక ప్రాంతంలో పర్యటిస్తూ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, గొల్లపూడి నాగేశ్వరరావు, సలిమిశెట్టి రాజామణి, బొజ్జలపూడి నాగేశ్వరరావు, జోనల్ కమీషనర్ శివరామకృష్ణ, ఇ.ఇ. సామ్రాజ్యం చలసాని రోజా, వల్లపాటి గోపాల కృష్ణ వై. రాజా, కె. వెంకటరత్నం, కె. వెంకటేశ్వరరావు, అక్కినేని రమేష్, కె.రవి, వై.రాజేంద్ర ప్రసాద్, గద్దె రమేష్, కె. ఆంజనేయ వాసు, చలసాని వాసు పాల్గొన్నారు.

# తెలుగుదేశం గూటికి వైసీపీ కర్లపాలెం సర్పంచ్

- ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన 36 కుటుంబాలు
- గ్రామాభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానన్న ఇంటూరి నాగేశ్వరరావు







కందుకూరు (చైతన్యరథం): వైసీపీ మద్దతుతో సర్పంచ్ గా ఎన్నికైన చాపల రమణయ్య సహా 36 కుటుంబాల వారు, కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. నియోజకవర్గంలో మొదటినుంచి వైసీపీకి పూర్తిగా కంచుకోట అయిన, గుడ్లూరు మండలం సాలిపేట పంచాయతీ కర్లపాలెం గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు మొదలయ్యాయి.

సర్పంచ్ చాపల రమణయ్యతో పాటు గ్రామపెద్ద చాపల మీరయ్య, లంకె సుబ్బారావు, చాపల శ్రీనివాసులు, పిన్ని వెంకటశేషయ్య, ఐలా వరప్రసాద్, వల్లభుని వెంకటశేషయ్య, పిన్ని శ్రీనివాసులు, చాపల వెంకటేశ్వర్లు, చాపల నరసింహం, ఇంకా పలు కుటుంబాలవారు టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విధానాలు నచ్చి టీడీపీలో చేరుతున్నామని, ఆయన ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం ఏర్పడిందని సర్పంచ్ రమణయ్య తెలిపారు. గ్రామస్తుల్లో మార్పు రావడం సంతోషంగా ఉందని, కర్లపాలెం గ్రామ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

# నియోజకవర్గ అభివృద్ధికి రాజీపడే ప్రసక్తే లేదు

- టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): ఎన్నో ఏళ్ళ నుండి తిష్ట వేసిన ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీపడే ప్రసక్తే లేదని గుంటూరు పశ్చిమ నియోకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం డివిజన్ల పర్యటనల్లో భాగంగా 20వ డివిజన్ లోని కొబ్బరి తోట, నంబూరు సుభాని కాలనీ, బాబు రాజేంద్ర ప్రసాద్ కాలనీ, సంపత్ నగర్ లో జోరువానలో సైతం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో సమస్యలను పరిశీలించి, అధికారుల నుండి వివరాలు అడిగితెలుసుకున్నారు. నగరంలో అభివృద్ధి చెందిన ప్రాంతాలతో పాటు వెనుకబడిన ప్రాంతాలలో కనీస మౌళిక సదుపాయాలకు కూడా నోచుకోకుండా ఉన్నాయని అవి 20వ డివిజన్‌లోని ప్రాంతాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే పీకలవాగు ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని, నంబూరు సుభాని కాలనీలో చిత్తడి రోడ్లు, మురుగు నీరుతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. జనావాసాల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి, వర్షపు నీరు నిలిచి ఉండటాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వెంటనే పిచ్చి మొక్కలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. పీకల వాగులోని వ్యర్థాలను తొలగించి, రోడ్డు మీద వేయుటం వలన తీవ్ర దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వాటిని వెంటనే తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పీకల వాగు కట్ట (నంబూరు సుభాని కాలనీ)లో రోడ్లు, మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలనీ కోరారు. కొబ్బరితోటలో నిర్మాణంలో ఉన్న మంచి నీటి రిజర్వ్ ట్యాంక్ వివరాలను అడిగి తెలుసుకొని, త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావాలని అధికారులను కోరారు. కొబ్బరితోట ప్రాంతంలో కూడా గంజాయి యధేచ్ఛగా అమ్ముతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనివచ్చారు. గంజాయి విషయంలో పోలీసులు కూడా కఠినంగా వ్యవహరిస్తున్నారని, పోలీస్ పెట్రోలింగ్ పెంచి గంజాయిని అరికట్టాలని పోలీసుల దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో తన్నీరు కృష్ణ,కొలసాని బాలకృష్ణ, ఉల్లిగోపాల్, బాలు,చెన్నం సాంబ శివరావు, ఈగ వీరయ్య, బాలాజీ,పాలిశెట్టి రఘు,హనుమంతరావు,సయ్యద్ ఆదం మరియు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి

- విశ్వాసం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పుట్టపర్తి (చైతన్యరథం): చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించాలని, రైతుల కళ్లలో ఆనందం కలిగించేలా దేవతలు దీవెనలు ఇవ్వాలని మొక్కుకున్నానని టీడీపీ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రగతి పథంలో నడవాలని ఆమె ఆకాంక్షించారు. శుక్రవారం పుట్టపర్తి మండలం నిడి మామిడమ్మ ఉట్ల పరుష కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని నిడి మామిడి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ,మాజీ మంత్రి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపిస్తూ ఊరేగింపుగా గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న వీరభద్ర స్వామి ఆలయానికి వెళ్ళారు. అక్కడి నుంచి నిడిమామిడి అమ్మ గ్రామదేవత దేవాలంలో పూజారులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ రాష్ట్రం అభివృద్ధి పథంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలబడాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆ దేవత లను ప్రార్థించారు. ఆ దేవుని ఆశీస్సులతో రాష్ట్ర సమ గ్ర అభివృద్ధి జరగాలని సకాలంలో వర్షాలు కురిసి రైతాంగం కళ్లల్లో ఆనందం కలిగించేలా దేవతల దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చేసేది నువ్వే.. ఓదార్చేది నువ్వే..

# “ఫేకు జగన్”





